ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 25.07.2025 | సంపుటి :12 సంచిక : 06 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370







## అనేక విప్లవాత్మక మార్పులకు 'మహాలక్ష్మి' కారణం

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించింది

ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచింది

పథకంపై ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ పోస్ట్

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష

## కేటీఆర్‌కు సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని సూచన


పై వార్తల వివరాలు 2 లో




# డాటాలో టాప్ తెలంగాణ


ఏ రాష్ట్రమూ సరిపోదు | అంచనాలకు మించి రేవంత్ రెడ్డి రాణించాడు | రాహుల్ కితాబు

- సమాజాన్ని వేగంగా అభివృద్ధి చేసే శక్తి ఒక్క విద్యకే ఉంది
- హిందీ, ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లిష్ కూడా ముఖ్యమే
- భాజపా నేతలు మాత్రం ఆ భాషను తీసేయాలని అంటున్నారు
- దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లిష్‌లో చదవకూడదా అని ప్రశ్న

న్యూఢిల్లీ(జనంసాక్షి):తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కులగణనపై దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఇచ్చిన ప్రజెంటేషన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కులగణన నిర్వహణ అంత తేలికకాదని, అయినా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఈ సర్వేను విజయవంతంగా చేపట్టారని ప్రశంసించారు. "ఆఫీస్ రూముల్లో కూర్చుని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. మిగతా 2లో..

ఢిల్లీలో సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు హాజరైన కాంగ్రెస్ ఎంపీలు, ఇతర నేతలు






## రాహుల్ బాటలోకి మోదీని తీసుకొచ్చాం

కులగణన చేసి రికార్డు నెలకొల్పాం | 88 కోట్ల పేజీల్లో కులగణన సర్వే డేటా నిక్షిప్తమైంది

- దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన
- హామీ మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించాం
- రాహుల్ డిమాండ్ మేరకు దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు నిర్ణయం
- బీసీ కోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- తెలంగాణ కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్

మోడీ ఒర్జినల్ బీసి కాదు.. కన్వర్టెడ్ : సీఎం సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం దిగివచ్చిన జనగణనతో మిగతా 2లో..



## తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే దేశానికే ఆదర్శం

- ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం
- తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బీసీ బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సీఎం రేవంత్, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే

న్యూఢిల్లీ(జనంసాక్షి):తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి మిగతా 2లో..

## భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం

స్వేచ్ఛా వాణిజ్యంపై ఇరు దేశాలు సంతకాలు



లండన్(జనంసాక్షి):భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న మిగతా 2లో..




## నకిలీ ఓటర్లను అనుమతించం

బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై స్పష్టం చేసిన ఈసీ 9లో

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి
- 'ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి మిగతా 2లో..






భారీ వర్షాలకు ములుగు అటవీ ప్రాంతంలో ఉప్పొంగుతున్న బొగత జలపాతం

## ములుగు జిల్లాలో కుండపోత

- రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- భద్రాచలం వద్ద ఉధృతంగా గోదావరి

ములుగు,హైదరాబాద్(జనంసాక్షి):ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో.. బొగత జలపాతం కనువిందు చేస్తోంది. అయితే.. బొగత జలపాతం ఉన్న ములుగు అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జలపాత మిగతా 2లో..



## ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు

ముంచుకొస్తున్న మరో సమరం ● నానాటికి రగులుతున్న థాయ్-కంబోడియా వివాదం



బ్యాంకాక్(జనంసాక్షి):సరిహద్దు గొడవలు, ఆలయాలు, మందుపాతరల ఘర్షణలు కలిసి ఇప్పుడు ఆసియాలో రెండు దేశాలను యుద్ధం ముందు నిలిపాయి. థాయ్‌ల్యాండ్-కంబోడియాలు యుద్ధం అంచుకు రావడం గమనార్హం. అసలు ఈ సరిహద్దు వివాదం తోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఇరు దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల మిగతా 2లో..




## భారతీయులకు ఉద్యోగాలివ్వొద్దు

అమెరికన్లపై దృష్టిపెట్టండి ● టెక్ కంపెనీలకు ట్రంప్ వార్నింగ్

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికా టెక్ దిగ్గజ కంపెనీలకు అ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘాటు వార్నింగ్ ఇచ్చారు. భారతీయులకు ఆ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కుతుండడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అమెరికన్ల గురించి ఆలోచించాలని సూచిస్తూ.. టెక్ కంపెనీలకు పరోక్ష హెచ్చరికలు జారీ చేశారాయన. అమెరికాలోని టెక్ కంపెనీలు భారతీయులకు ఉద్యోగాలివ్వడం మాని అమెరికన్ల గురించి ఆలోచించాలని ట్రంప్ అన్నారు. "గూగుల్, మైక్రోసాఫ్ట్, ఇతర కంపెనీలు విదేశీయులను నియమించుకోవడం ఆపేయాలి. బదులుగా అమెరికన్లకు అవకాశాలు ఇవ్వాలి. చైనాలో ఫ్యాక్టరీలు నిర్మించడం కాకుండా అమెరికాలోనే నెలకొల్పి ఉద్యోగాలు ఇవ్వాలి" అని అన్నారాయన. బుధవారం వాషింగ్టన్‌లో మిగతా 2లో..

### అనుమతి లేకుండా సాగర్ కుడి కాలువకు నీటి విడుదల..

ఏపీ అధికారులపై కేఆర్ఎంబీకి తెలంగాణ ఫిర్యాదు




2లో

### మళ్లీ పాక్ కవ్వింపు చర్యలు

6 డ్రోన్లను కూల్చేసిన భారత్



## రష్యాలో ఘోర విమాన ప్రమాదం



ఘటనలో 43 మంది దుర్మరణం

గమ్యానికి అతిదగ్గరలో కూప్పకూలిన లోహవిహంగం

మాస్కో(జనంసాక్షి):రష్యాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న అంగారా ఎయిర్‌లైన్స్ విమానం చైనా సరిహద్దు లో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25.07.2025

# అనేక విప్లవాత్మక మార్పులకు 'మహాలక్ష్మి' కారణం

- ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించింది
- ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచింది
- పథకంపై ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్ట్

**హైదరాబాద్(జనంసాక్షి):** ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు."ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లుగా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసింది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

# అనుమతి లేకుండా సాగర్ కుడి కాలువకు నీటి విడుదల..

### ఏపీ అధికారులపై కేఆర్ఎంబీకి ఫిర్యాదు తెలంగాణ

**నాగార్జునసాగర్(జనంసాక్షి):** ఏపీ అధికారుల తీరుపై తెలంగాణ ఎన్ఎస్పీ అధికారులు కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. నాగార్జునసాగర్ కుడి కాలువకు ఏపీఎన్ఎస్పీ అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా నీటిని విడుదల చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్ఎస్పీ ఎస్పీ మల్లికార్జున రావు మాట్లాడుతూ.. కుడి కాలువకు నీటి విడుదల విషయంలో ఏపీ అధికారులు కేఆర్ఎంబీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా బుధవారం సాయంత్రం నీటిని విడుదల చేశారని, ఈ విషయంపై కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశామని తెలిపారు.కృష్ణా నది యాజమాన్య బోర్డు ఆదేశాలతోనే కుడి కాలువ మూడో గేటు ద్వారా 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని ఏపీ అధికారులు చెబుతున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి భారీగా వరద వస్తోందని, ప్రాజెక్టులో నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నట్లు తెలిపారు.

# ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు

శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది. కానీ, ఆ దేవాలయం కేంద్రంగా స్థానిక సెంటిమెంట్లు తరచూ వివాదాలకు కారణమవుతున్నాయి. కంబోడియా విజ్ఞప్తి మేరకు 2008లో ఈ ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. దీనిని థాయ్‌ల్యాండ్ తీవ్రంగా వ్యతిరేకించింది. కంబోడియా నాడు చూపిన మ్యాప్‌లో 4.6 చదరపు మైళ్లను ఆక్రమించుకొన్నట్లు ఆరోపించింది. వాస్తవానికి ఇక్కడ సరిహద్దుల నిర్ధరణ జరగలేదు. ఇది 2008-11 మధ్య పలు సార్లు ఘర్షణలకు దారితీసింది. 2011లో దాదాపు డజను మంది ప్రాణాలు కోల్పోయారు. సరిహద్దుల్లోని వేల మంది ఇళ్లను వదిలి పారిపోయారు.

ఏనుగు దాడిలో సీఈఓ మృతి

కొన్నేళ్ల ముందు ఐసీజే మరో తీర్పు ఇచ్చి అగ్గి రాజేసింది. ప్రీహ్ విహార్ పరిసరాల్లో కంబోడియా సార్వభౌమత్వం ఉందని.. థాయ్ దళాలు వైదొలగాలని కోరింది. దీనికి బ్యాంకాక్ అంగీకరించినా.. మ్యాప్‌లు, మిలిటరీ గస్తీలపై వివాదం మొదలైంది. ఇక తమ దేశ పరిధిలోని సురిన్ ప్రావిన్స్‌లోని ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ప్రాంతాలు కూడ ఇరు దేశాల వివాదాస్పద ప్రదేశాలుగా మారిపోయాయి. ఈ ఏడాది మే నెలలో జరిగిన ఘర్షణలో ఓ కంబోడియా సైనికుడు మృతి చెందాడు. పినోమ్ పెన్‌లో ఇది జాతీయవాద సెంటిమెంట్‌ను ఎగదోసింది. అధికారం చేపట్టిన పది నెలలకే థాయ్‌లాండ్ యువ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రాకు పదవీగండం ఈ వివాదం నుంచే వచ్చింది. కంబోడియా మాజీ ప్రధాని హున్‌సేన్‌తో ఫోన్‌కాల్‌లో మాట్లాడింది. అంకుల్ అంటూ ఆయనను సంబోధించిన ఆమె.. తన దేశంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా థాయ్ ఆర్మీ కమాండర్ తనకు వ్యతిరేకంగా ఉన్నాడని పేర్కొన్నారు. అయితే, వీరిద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్‌కాల్ సంభాషణ లీకైంది. దీంతో సొంత పక్షం నుంచే ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని ఫోన్‌తో తమ దేశ పరువు, ఆర్మీ గౌరవం దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ షినవత్రా సంకీర్ణ ప్రభుత్వం నుంచి కన్జర్వేటివ్ భూమ్‌జాయ్‌థాయ్ పార్టీ విడిపోయింది. షినవత్రా పదవిని కోల్పోయారు. ఇక్కడ కంబోడియా వ్యతిరేక సెంటిమెంట్ ఎంత బలంగా ఉందో ఈ ఘటన చెబుతోంది. ఇటీవల కాలంలో ఇరుదేశాల మధ్య మందుపాతరల అంశం కీలకంగా మారింది. వివాదాస్పద ప్రదేశాల్లో ల్యాండ్‌మైన్లు పేలడంతో థాయ్‌ల్యాండ్ సైనికులు గాయపడ్డారు. థాయ్ ఇది తమ ప్రదేశంలో జరిగిందని చెబుతుండగా..కంబోడియా మాత్రం ప్రీహ్ విహార్ ఆలయ పరిసరాల్లో చోటు చేసుకొందని వాదిస్తోంది. వారం క్రితం కూడా వివాదాస్పద స్థలాల్లో ఇలాంటి ఘటనలే చోటు చేసుకొన్నాయి. పినోమ్ పెన్ సేనలు రష్యా నుంచి కొనుగోలు చేసిన మైన్లను ఇటీవలే ఇక్కడి భూమిలో పాతినట్లు బ్యాంకాక్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను కంబోడియా ఖండించింది. థాయ్ సేనలే ఒప్పందంలోని గస్తీ మార్గాలను ఉల్లంఘిస్తున్నాయని చెబుతోంది.తాజాగా సరిహద్దు వివాదం ముదరడంతో థాయ్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలు రంగంలోకి దిగి ట మోన్ థోమ్ ఆలయ ప్రదేశంలో బాంబింగ్‌చేశాయి.

# రాహుల్ బాటలోకి మోదీని తీసుకొచ్చాం



పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.అంతకుముందు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

## డాటాలో తెలంగాణ టాప్

భాజపా నేతలను అడగండి.. వారి పిల్లలు ఏ భాషలో చదువుతున్నారో? దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లిష్‌లో ఎందుకు చదవకూడదు?"అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. సరైన డేటా ఉంటే ఏదైనా చేయగలం. ఇప్పుడు ఆ రాష్ట్రం చేతిలో సరైన డేటా ఉంది. భారత్‌లో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. దేశంలో కులగణన నిర్వహణకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. అయితే కేంద్రంలోని భాజపా సర్కారు సరైన రీతిలో దీన్ని చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి ఆ పార్టీ ఇష్టపడదు. సమాజాన్ని వేగంగా అభివృద్ధి చేసే శక్తి ఒక్క విద్యకే ఉంది. ఇంగ్లిష్‌లో విద్య ఇప్పుడు దేశానికి అత్యవసరం. హిందీ, ప్రాంతీయ భాషలు ముఖ్యం కాదని నేను చెప్పట్లేదు. ఇంగ్లిష్‌తోపాటు అవి కూడా ముఖ్యమే. కానీ, భాజపా నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను తీసేయాలని అంటున్నారు.

## కేటీఆర్‌కు సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు

### ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని సూచన

**హైదరాబాద్(జనంసాక్షి):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు.

ముంబయి బాంబు పేలుళ్ల కేసు

## మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులసు జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ ట్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది.

## తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే దేశానికే ఆదర్శం

జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు.దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు.

# రష్యాలో ఘోర విమాన ప్రమాదం

43 మంది మృతి చెందినట్లు సమాచారం.ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. స్థానిక కాలమానం ప్రకారం.. సుమారు 43 మందితో(ప్రయాణికుల ం(ఐదుగురు చిన్నారులు సహా), సిబ్బంది) టిండా ఎయిర్‌పోర్టుకు అది చేరుకోవాల్సి ఉంది. అయితే గమ్యస్థానానికి కొద్దికిలోమీటర్ల దూరంలో ఉండగానే ఈస్ట్రన్ అమూర్ రీజియన్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో(ఏటీసీ) సంబంధాలు తెగిపోయింది. దీంతో విమానం అదృశ్యమైనట్లు ప్రకటించిన అధికారులు.. దాని ఆచూకీ కోసం ప్రయత్నించారు.అయితే.. కాసేపటికే అమూర్ రీజియన్‌లోని దట్టమైన అడవుల్లో విమాన శకలాలను గుర్తించారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే ప్రమాద తీవ్రత దృష్ట్యా ఎవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేశారు. అంగారా ఎయిర్‌లైన్స్ రష్యాలోని ఇర్కుట్స్క్ కేంద్రంగా పనిచేసే ప్రాంతీయ విమాన సంస్థ. ఇది 2000లో స్థాపించబడింది. అంగారా నది పేరు మీద ఎయిర్‌లైన్స్‌కు ఈ పేరు పెట్టారు. సైబీరియాతో పాటు రష్యాలోని ఇతర ప్రాంతాలకు ఈ విమానయాన సంస్థ నిత్యం రవాణా సేవలు అందిస్తోంది. అలాగే చైనాలోని మాంఝౌలి రీజియనకు కూడా సర్వీసులను నడుపుతోంది.

## మళ్లీ పాక్ కవ్వింపు చర్యలు

### 6 డ్రోన్లను కూల్చేసిన భారత్

**చండీగఢ్(జనంసాక్షి):** పాక్ ఆగడాలు ఆగడం లేదు. ఏదో ఓ రకంగా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలను, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపేందుకు పాకిస్థాన్ కుట్ర పన్నింది. దానిని భగ్నం చేసిన భారత సరిహద్దు దళం ఆరు డ్రోన్లను కుప్పకూల్చింది. మూడు తుపాకీలు, మేగజీన్లతోపాటు కేజీ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వెల్లడించారు. బుధవారం రాత్రి.. అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమ య్యారు. పాక్‌కు చెందిన డ్రోన్లు దూసుకొస్తున్నట్లు గుర్తించి కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. మోథే సమీపంలో 5 డ్రోన్లను నేల కూల్చారు. మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కేజీల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు గురువారం తెల్లవారు జామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరో డ్రోన్‌ను కూల్చివేసినట్లు తెలిపారు. వీటితోపాటు దాల్ సమీపంలోని పంటపొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఓ మ్యాగజీన్ గుర్తించినట్లు బీఎస్ఎఫ్ వెల్లడించింది



# ములుగు జిల్లాలో కుండపోత

సందర్శన సుర క్షితం కాదని అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరించారు. బొగత జలపాతం దగ్గరకు రావొద్దని సూచించారు. జులై 26 వరకూ బొగత జలపాత సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించారు. బొగత జలపాతం సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించిన అటవీ శాఖ అధికారులు ముత్యాలధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణపురంలో ఉన్న జలపాతాల సందర్శనపై శాశ్వత నిషేధం విధించడం గమనార్హం.బొగత జలపాతం వరంగల్ నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాజేడు మండల పరిధిలో ములుగు పట్టణానికి 90 కిలోమీటర్ల దూరంలో బొగత జలపాతం ఉంది. అయితే.. కాస్త వర్షాలు తగ్గాక జలపాతం అందాలను చూసేందుకు వెళ్లడం మంచిదని అన్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను వాతావరణ శాఖ ఇంకా హై అలర్ట్‌లోనే పెట్టింది. ఆ రెండు జిల్లాల్లో గురువారం కూడా అతిభారీ వర్షాలు కురిసాయి. ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, పరిస్థితులను బట్టి అది రెడ్ అలర్ట్ కిందకూ మారే అవకాశాలూ లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో ములుగు జిల్లా అతలాకుతలమైంది. బుధవారం ఉదయం 8.30 వరకే ములుగు జిల్లా వెంకటాపురంలో 25.5 సెంటీ-మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. అదే జిల్లా ఏటూరు నాగారంలో 18.5, మంగపేటలో 15.9, ఆలుబాకలో 14.9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. బుధవారం ఉదయం నుంచి కూడా అత్యంత భారీ వర్షాలు కురిశాయి.బుధవారం ఉదయం 8.30 నుంచి రాత్రి వరకు అక్కడ 21.5 సెంటీ-మీటర్ల వర్షపాతం రికార్డు అయింది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 23.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా మంగపేటలో 12 సెం.మీ, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రవీంద్ర నగర్‌లో 10.7, ములుగు జిల్లా ఏటూరు నాగారంలో 10.5, ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 10.2, ములుగు జిల్లా ఆలుబాకలో 10.1, కరీంనగర్ లో 9.3, గంగిపల్లిలో 7.5, భద్రాద్రి జిల్లా మణుగూరులో 7 సెంటీ-మీటర్ల చొప్పున వర్షం పడింది.ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వాన పడుతుందని పేర్కొంది. ఇవాళ(గురువారం) జయశం కర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొం డ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందం టూ.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.శుక్రవారం ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని, గంటకు 30 నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంటూ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## భారతీయులకు ఉద్యోగాలివ్వొద్దు

జరిగిన ఏఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. అమెరికా కంపెనీలు ఇప్పుడు ఉద్యోగాల రూపకల్పన మీదే దృష్టిసారించాలి. చైనాలో ఫ్యాక్టరీలను కాకుండా.. ఈ నేల మీదే ఏర్పాటు చేయాలి. అలాగే భారత్‌కు చెందిన ఐటీ నిపుణులకు ఉద్యోగాలు ఇచ్చే బదులు ఇక్కడివారికే ఉద్యోగాల ఇవ్వడం మీద దృష్టిసారించాలి" అని ప్రసంగించారాయన.గ్లోబలిస్ట్ మైండ్‌సెట్‌తో అమెరికా టెక్ పరిశ్రమ ముందుకు సాగుతోంది. అయితే ఈ ధోరణి వల్ల అమెరికన్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు. కొన్ని ప్రముఖ కంపెనీలు ఇక్కడి స్వేచ్ఛను ఉపయోగించుకుని లాభాలు అర్జిస్తున్నాయి. కానీ, బయటి దేశాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. అలాగే బయటి నుంచి వచ్చినవాళ్లకే ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నాయి. టెక్ కంపెనీలు అనుసరించే ఈ రాడికల్ గ్లోబలిజం విధానంతో అమెరికన్ ఉద్యోగులు మోసపోయారు. అయితే ట్రంప్ పాలనలో ఆ రోజులు అయిపోయాయని అని హెచ్చరిక జారీ చేశారు.అమెరికా టెక్నాలజీ కంపెనీలు ఇక అమెరికా కోసమే. అమెరికా కోసం పని చేయండి. అమెరికా ఫస్ట్ నినాదమే మనకు కావాల్సింది. అదే మేం మిమ్మల్ని కోరుతోంది కూడా అని అన్నారాయన. ఈ సదస్సులో కీలకమైన మూడు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై ఆయన సంతకం చేశారు. అలాగే.. ఏఐ అనే పేరు తనకు నచ్చలేదని అన్నారాయన. "అర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ అనే పేరు నాకు నచ్చలేదు. ఇది టెక్నాలజీకి ఉన్న సత్తా. అందుకే ఇంతకంటే మంచి పేరు ఉండాలని నేను కోరుకుంటున్నా. ఇది అర్టిఫీషియల్ కాదు.. జీనియస్ ఇంటెలిజెన్సీ" అని అన్నారాయన.



## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ-సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం

ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నా.ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు

**ఇబ్బందేం లేదు.. ఇంగ్లీష్ పదాలు ఉపయోగించొచ్చు: ప్రధాని మోదీ**

బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశంతో చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం తెలిసిందే. 'ఎఫ్‌టీఏ'పై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. "ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి" అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదంటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. రెండు దేశాల సందర్శనలో భాగంగా ప్రధాని మోదీ ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్నారు.

# అప్రమత్తంగా ఉండండి.. జిల్లాల్లో పర్యటించండి

- ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ
- సంగారెడ్డి నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి
- హైరిస్క్ జోన్లలో ప్రివెంటీవ్ మెజర్స్‌పైన దృష్టి పెట్టాలని ఆదేశం
- వరద ప్రభావిత ప్రాంతాల నుంచి గర్భిణులను తరలించాలని సూచన
- హాస్పిటళ్లలో సానిటేషన్‌పై స్పెషల్ ఫోకస్.. పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలో వర్షాలు, వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. తక్షణమే జిల్లాలకు వెళ్లి, ప్రభుత్వ హాస్పిటళ్లను సందర్శించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు సంగారెడ్డి పర్యటనలో ఉన్న మంత్రి.. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఇతర ఉన్నతాధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రివెంటివ్ మెజర్స్‌పైన దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్లను అలర్ట్ చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో అవేర్‌నెస్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో యాంటిలార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ విస్తృతంగా చేయాలన్నారు. క్రమం తప్పకుండా మంచి నీటి నమూనాలను పరీక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ హాస్పిటళ్లలో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉన్నందున, ఓపీ కౌంటర్లను పెంచాలని, అవసరమైతే ఓపీ టైమింగ్స్‌ను పొడిగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అన్నిరకాల మెడిసిన్స్, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్స్, టెస్టింగ్ కిట్స్ సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇన్‌పేషెంట్లు, అవుట్ పేషెంట్లకు అవసరమైన అన్ని టెస్టులు హాస్పిటల్స్‌లోనే చేయాలన్నారు. టీ–డయాగ్నస్టిక్ సెంటర్లపై పర్యవేక్షణ పెంచాలని, అన్ని రకాల టెస్టులు చేయడంతోపాటు, అదేరోజు పేషెంట్లకు రిపోర్టులు అందజేయాలన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో సానిటేషన్, డైట్ నిర్వాహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హాస్పిటళ్లలో తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో జిల్లా, రాష్ట్రస్థాయి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలన్నారు. ప్రైవేటు హాస్పిటళ్లపై నిఘా పెంచాలని, డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లులు అధికంగా వేసే హాస్పిటళ్లపై నిబంధనల ప్రకారం వ్యవహరించి, పేషెంట్లను దోచుకోకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయని, ఈ క్రమంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లోనే గడుపుతారని.. ఈ క్రమంలో పాము, తేలు కాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి టీచింగ్ హాస్పిటల్ వరకూ అన్ని హాస్పిటళ్లలో పాము, తేలు కాటు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ అందించేందుకు అవసరమైన మెడిసిన్, ఇంజెక్షన్లు అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తూ.. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరలో ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలని మంత్రి సూచించారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాలు, గాలుల వల్ల విద్యుత్ అంతరాయం తలెత్తే ప్రమాదం ఉన్నందున, హాస్పిటళ్లలోని జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

## ఫలాలు సమానంగా అందినప్పుడే సామాజిక న్యాయం

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




**ఢిల్లీ (జనంసాక్షి) :** ఢిల్లీలోని ఇందిరా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనపై పవర్ పాయింట్ ప్రెసెంటిషన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో జనాభా ప్రకారం ఎవరి వాటా వారికి అందాలని ప్రభుత్వ ఫలాలు సమానంగా అందినపుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని రాహుల్ గాంధీ సంపూర్ణంగా నమ్మారని అన్నారు. ఆయన ఆలోచన విధానం ప్రకారమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్గం ప్రత్యేక శ్రద్ధ తీస్కొని కులఘనన అన్ని రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని పూర్తి చేసారని అన్నారు. నేడు దేశానికి తెలంగాణ కులఘనన ఆదర్శంగా నిలిచిందని దేశంలో జనగణనతో పాటు కులగణన చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విజయమని అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని అన్నారు. దేశం మొత్తం బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఇది అంకురార్పణ అన్నారు. ఎన్నో ఏళ్ల బిసి కలలను అందరూ సహకరించి అమలయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

**కాళేశ్వరం, జూలై 24 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద కాళేశ్వరం పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్ర నుండి కాళేశ్వరం మీదుగా భూపాలపల్లికి రెండు బైక్ లపై వెళ్తున్న కొరల్ల అంజనీ కుమార్, రొద్ద జశ్వంత్, మట్ల అఖిల్ అను ముగ్గురు వ్యక్తులు పోలీస్ వాహనాన్ని చూసి అనుమానాస్పదంగా పారిపోయుటకు ప్రయత్నించగా వారిని అదుపులోనికి తీసుకున్నారు. వారి బైకులను తనిఖీ చేయగా వారి వద్ద ఒక బ్యాగులో 1.314 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వారిని కస్టడీలోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ అనంతరం గురువారం భూపాల్ పల్లి కోర్ట్ నందు హాజరు పరచగా జడ్జి వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది. యువత ఇలాంటి మాదకద్రవ్యాలకు బానిసలై వారి జీవితం నాశనం చేసుకోవద్దని, అంతే కాకుండా ఇలాంటి గంజాయి గుట్కా లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని కాళేశ్వరం ఎస్ఐ జి.తమాషా రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వర్షాల వేళ గర్భిణికి అవస్థలు

### పురిటి నొప్పులు రావడంతో భుజాలపై వాగు దాటించిన పెద్దలు

**ములుగు, జూలై24 (జనంసాక్షి) :** సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న వైనం మరోటి వెలుగులోకి వచ్చింది. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు వాళ్ల కష్టాలు వర్ణణాతీతం. గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులుఆమెను ఎత్తుకుని వాగు దాటించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధి అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి కృష్ణవేణి అనే మహిళ నిండు గర్భిణి. ఆమెకు గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగులో ఆ మహిళను భుజాలపై మోసుకుంటూ వెళ్లి వాగు దాటించారు. ఈ సీజన్‌లో ఆస్పత్రికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. అక్కడికి చేరుకోవాలంటే మాత్రం అల్లిగూడెం– నర్సాపూర్ మార్గమధ్యలో ఉన్న కిన్నెరసాని వాగు దాటాల్సిందే. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.



## గద్వాల పత్తి విత్తన రైతులకు న్యాయం చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్



**నడిగడ్డ గద్వాల (జనంసాక్షి) :** గద్వాల జిల్లాలో పత్తి విత్తనాలు సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్ చేశారు.గురువారం రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, రైతు సంఘం నాయకులు వెంకటస్వామి,వివిధ నర్సింహ్మా , సంకపురం మల్లేష్ లతో కలిసి వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్ గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ...సాగు చేస్తున్న 40 వేల ఎకరాల విత్తన రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు ఎకరానికి ఇచ్చే పెట్టుబడి సహాయం లక్ష రూపాయలు కంపెనీలు నుండి ఇప్పించాలని డిమాండ్ చేశారు. గద్వాల జిల్లాలో గత 25 సంవత్సరాల నుండి సీడ్ పత్తి విత్తన ఉత్పత్తి రైతులు 25 వేల మంది 40వేల ఎకరాలలో సాగు చేస్తున్నారు. ఇక్కడ సుమరు 16 కంపెనీలు (మధ్యవర్తులు) ఆర్గనైజర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ప్రతి సంవత్సరం బిటి, నాన్ బిటి విత్తనాలు ఆర్గనైజర్ ద్వారా రైతులకు ఇచ్చి ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి సాయం ఇస్తున్నారు. ఈ సంవత్సరం కూడా 40 వేల ఎకరాలకు విత్తనాలు ఇచ్చారు. రైతులు పంట సాగు చేశారు. కొనేటప్పుడు కంపెనీలు ఆర్గనైజర్స్ మేము ఎకరానికి 2 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేస్తాము పెట్టుబడి సాయం ఇవ్వము అంటున్నారు. కాబట్టి దీనిపై సమగ్ర విచారణ చేసి రైతులు పండించిన మొత్తం పంటలు కంపెనీలు కొనుగోలు చేసి పెట్టుబడి సాయం లక్ష రూపాయలు రైతులకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటలు మొత్తంకొనుగోలు చేయాలని, ప్యాకెట్ ధర రూ.800/– చెల్లించాలని, కంపెనీ రైతుల మధ్య అగ్రిమెంట్ ఉండాలి.పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఎకరాకు వడ్డీలేని రుణాలు రూ.2 లక్షలు ఇవ్వాలని, జిన్నింగ్ ఖర్చులు కంపెనీలే భరించాలి. రైతులు పంట ఇచ్చిన వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉరుకుందు, వీరేశ్, నారాయణ, తిమ్మప్ప,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేళ కామాఖ్య అమ్మవారికి బీఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు

**ఖానాపూర్ రూరల్, జులై 24 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే డైనమిక్ లీడర్ రాష్ట్ర మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పై కార్యకర్తల్లో ఉన్న అభిమానం రాష్ట్రాలు దాటింది. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ ప్రధాన అనుచరుడు కొక్కుల ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం అస్సాం రాష్ట్రంలోని కామాఖ్య అమ్మవారి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందించేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కేటీఆర్ ఫ్లెక్సీని ప్రదర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రదీప్ తో పాటు ఖానాపూర్ స్వర్ణకారుల సంఘం మాజీ అధ్యక్షులు పీసర రాం చందర్, యువజన నాయకుడు నావత్ సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.






## భారీ వర్షానికి కూలిన ఇల్లు

**మల్హర్, జులై 24(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల పరిధిలోని కొయ్యూరు గ్రామానికి చెందిన ఎడ్ల లక్ష్మి అనే వితంతురాలు ఇల్లు బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా కూలిపోయింది. బాధితురాలుకు నీడువా నీడ లేకుండా అయింది. నిరుపేద ఐన బాధితురాలును ప్రభుత్వం ఆదుకోవాలి అని కన్నీటి హృదయంతొ వేడుకుంటుంది.సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు స్పందించాలి అని స్థానికులు కోరుచున్నారు.

## జువైనల్ హోం నుంచి ఐదుగురు బాలురు పరార్

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): నగరంలోని సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని జువెనైల్ హోం నుంచి ఐదుగురు బాలురు పరారయ్యారు. ఈనెల 21న రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. 16–17 ఏళ్ల వయసున్న వీరిలో ఇద్దరు ఏపీకి చెందినవారు కాగా.. ముగ్గురు తెలంగాణ వాసులు. రాత్రి భోజన సమయంలో సిబ్బంది కళ్లుగప్పి ఈ ఐదుగురు బాలురు గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకి వెళ్లారు. వీరి కదలికలు సిబ్బందికి కనబడకుండా మరో ఇద్దరు అడ్డుగా నిల్చున్నారు. దీంతో పథకం ప్రకారం.. మొదటి అంతస్తులోని గేటు తాళం విరగొట్టి పైనుంచి దూకి పారిపోయారు. బాలుర పరారీపై సంబంధిత అధికారి ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆగస్టు 2న అగ్రికల్చరల్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆగస్టు 2వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ 55వ స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. ఈ 55వ స్నాతకోత్సవానికి ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఎల్ జాట్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరు కానున్నారు. మొత్తం 519 మంది అండర్ గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్, పీహెచ్‌డీ స్కాలర్స్ తమ డిగ్రీలను అందుకోనున్నారు. మొత్తం 9 మంది విద్యార్థులు(పీజీ, పీహెచ్‌డీ) గోల్డ్ మెడల్స్ అందుకోనున్నారు. ఇద్దరు పీజీ, పీహెచ్‌డీ స్టూడెంట్స్ రూ. 25 వేల క్యాష్ ప్రైజ్ అందుకోనున్నారు. మరో 20 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కూడా బంగారు పతకాలను అందుకోనున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు.

## ఆరోగ్య వరంగల్‌గా తీర్చిదిద్దాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి




**వరంగల్ ప్రతినిధి, జులై 24(జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన సేవలందించి ఆరోగ్య జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జిల్లాలో జరుగు ఆరోగ్య కార్యక్రమాలపై పి పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల వివరాలు తెలుసుకొని వారు చేయు ఆరోగ్య కార్యక్రమాలపై విపులంగా చర్చించి తగిన సూచనలు చేశారు. ముందుగా ఆర్ బి ఎస్ కే సిబ్బంది అందించే సేవలపై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలో అంగన్వాడి సెంటర్లో పిల్లలను పరీక్షలు చేసి వారికి ఆరోగ్యం పై తగిన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. కిషోర్ బాలబాలికలకు ప్రారంభించబోయే కార్యక్రమాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వైద్యాధికారులు ప్రతి శనివారము పాఠశాలను సందర్శించి పిల్లలకు స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన కల్పించి వారిని మానసికంగా మంచి పౌరులుగా తయారు చేయడానికి కృషి చేయాలని అన్నారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించి ఆరోగ్యంపై అవగాహన, పౌష్టిక ఆహారము తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. టీ హబ్ లో నిర్వహించే పరీక్షలు సకాలంలో చేరవేసి వ్యాధులకు అనుకూలంగా చికిత్స అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ సేవలు విస్తృతం చేసి ప్రజల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వర్తించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వర్షాకాలంలో సంక్రమించే అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు తీవ్రమైన నీళ్ల విరేచనాలు మొదలగు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సమస్యలు ఉన్న ప్రజలకు వెంటనే తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లాలో కుష్ఠి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని స్క్రీనింగ్ చేసి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మోహన్ సింగ్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు , బస్తీ దవాకాన డాక్టర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఫిజియోథెరపీ డాక్టర్ నరసింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిఓ అర్చన, డిడిఎం నిఖిల్ రెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారం ఇచ్చినోళ్లు ఆకలి తీర్చాలి


- 40ఏండ్లు ఓట్లేసినోళ్లకు పైసా సాయం చేయని దుద్దిళ్ల కుటుంబం
- ఎంబీబీఎస్ చదువుకు సాయం అందించమంటే స్పందించలేదు
- జ్యోత్స్న ఎంబీబీఎస్ చదువు పూర్తి ఖర్చులను మేమే భరిస్తాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెల్లడి



**కాటారం జూలై 24 (జనం సాక్షి) :** ఓట్లు వేసి అధికారం, పదవులు ఇచ్చిన పేదవర్గాలు ఇంకా ఆకలితో ఉంటూ సాయం కోరుతున్నారంటే అవమానపడాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. కాటారం మండల కేంద్రానికి చెందిన గంట వెంకటస్వామి కూతురు గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు కోసం అవసరమయ్యే ఖర్చును తామే భరిస్తామంటూ ప్రకటించారు. గురువారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా “గిఫ్ట్ ఏ స్మైల్ “ భాగంగా ఎంబీబీఎస్ చదువుతున్న గంట జ్యోత్స్నను కలిసి చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ తన జన్మదినం సందర్భంగా చేసే కార్యక్రమాలు బీద ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలని, వారి కళ్లలో ఆనందం కనబడాలని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో బాగంగానే తాము జ్యోత్స్న కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అయితే కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న గత జనవరి మాసంలోనే తన ఎంబీబీఎస్ చదువుకు సాయం చేయాలని కోరుతూ పేదరికం డాక్టర్ కలలకు అడ్డమని పలు పత్రికల్లో సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో తాము సైతం బీద బిడ్డకు అండగా నిలువాలని ప్రెస్‌మీట్‌లు నిర్వహించామని తెలిపారు. కానీ ఈ నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఓట్లు వేసిన దుద్దిళ్ల కుటుంబం బీద బిడ్డ విషయంలోస్పందించలేదన్నారు. ఇన్ని రోజులు దుద్దిళ్ల కుటుంబం స్పందిస్తుందని వేచి చూశామని, కానీ పేదల కష్టాలు, ఆకలి వాళ్లకు అవసరం లేదని, కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి ఓట్లు వేయించుకోవడం తప్ప ఇంకేది అవసరం లేదని అర్థం అయిందన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం వేస్తే ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఓ పేద కుటుంబంలో జరిగే పెండ్లికో, ఎవరైన చనిపోతనో, గరీబు బిడ్డ చదువులో నయా పైసా సాయం చేయలేదని ఆయన గుర్తు చేశారు. సామాన్య కుటుంబంలో జన్మించిన తాను తన తల్లి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని పదేండ్లుగా సాయం చేస్తున్నానని, సేవ చేయడం అంటే కన్పించాలే కానీ మాటల్లో కాదని ఆయన హితవు పలికారు. ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నిస్తే తనను అంతం చేయాలని చూస్తున్నారని, తాను చనిపోయే వరకు సమాజం కోసమే పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తాను మాట్లాడితే కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ బీసీలు దుర్భాషలాడుతూ మాట్లాడుతున్నారని, తనను తిట్టే సమయాన్ని ఇలాంటి బీదబిడ్డలకు సాయం చేయమని మంథని ఎమ్మెల్యేను అడుగాలని ఆయన సూచించారు.

## ఈసారి బీసీ సామాజిక వర్గాల నుండి

# ఉపరాష్ట్రపతిని ఎన్నుకోవాలి



ఇదే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు తొలి అడుగు కాలం ఎవరికోసం ఆగదు. మనం జీవితానికి ఒక ప్రణాళిక వేసుకుంటాము. జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుంటాము. అవి సాధించడానికి కృషి చేస్తుంటాము. అయితే అన్నికాలాలు, అన్ని సమయాలు మనకు అనుకూలంగా ఉండవు. కాలం, పరిస్థితులు అనేక మార్పులు తీసుకుంటాయి. ఆ సమయంలో తమను తాము తిరిగి పునర్నిర్మించుకొని ముందుకు సాగాలి. పునర్నిర్మించుకొని ముందుకు సాగేవారే విజేతలు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం మనం ఊహించింది కాదు. ఆ యుద్ధాన్ని ఎవరు కోరుకోలేదు. కానీ ఆ యుద్ధం వల్ల ప్రపంచంలో అనేక పరిణామాలు సంభవించాయి. ధరలు పెరిగాయి. దేశాలమధ్య సంబంధాలు మారాయి. రెండు దేశాల్లో చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలు అల్లకల్లోలం అయ్యాయి. అలాగే హమాస్ పాలస్తీనా తరఫున ఇజ్రాయెల్‌పై అకస్మాత్తుగా విరుచుకుపడుతుందని ఎవరూ ఊహించలేదు. దాని పరిణామాలు భయంకరంగా, ఇంత తీవ్రంగా ఉంటాయని హమాస్ నాయకులు కూడా ఊహించి ఉండరు. చివరకు ప్రత్యక్షంగా అమెరికా ఇజ్రాయెల్ తరఫున నిలబడి అటు ఇరాన్‌ను ఇటు ఉక్రెయిన్, రష్యాను, ఇండియా, పాకిస్తాన్ సంఘర్షణల్లో పాకిస్తాన్‌వైపు నిలబడి ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం మనం ఊహించిన సంఘటనలు కావు. అమెరికాలోని భారతీయ సంతతివారు డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఇలా భారతీయుల మీద విరుచుకుపడతాడని తెలియదు. తెలిసి ఉంటే ఓట్లు వేసి గెలిపించేవారు కాదు. డొనాల్డ్ ట్రంప్ ఏ పూట ఏ మాట మారుస్తాడో తెలియదు.

అలాగే అకస్మాత్తుగా రాష్ట్రపతి ధనఖర్ తన పదవికి రాజీనామా చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఆ తర్వాత వెంటనే ఉపరాష్ట్రపతికి ఎన్నికలు జరుగాల్సి ఉన్నది. ఏ పార్టీ కూడా దీనికి సిద్ధంగా లేదు. ఈ ఆకస్మాత్తు పరిణామాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశీ పర్యటనకు బయలుదేరారు. ఒకవైపు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ రాజీనామా ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఈ సమయంలో ప్రధాని విదేశాలకు పయనమయ్యారు. ఇక్కడ అన్ని పార్టీలు, పత్రికలు, మీడియా, సోషల్ మీడియా అనేక ఊహలు, ఊహాగానాలు చేస్తున్నాయి. పని పెరిగింది. ప్రధాని లక్ష్యం ఒక్కటే తన కార్యక్రమాలు పక్కన పెట్టి ఈ మారుతున్న పరిస్థితిలలో తమ తక్షణ కర్తవ్యాలను నిర్ణయించుకోవాల్సి వచ్చింది.

కాంగ్రెస్, ఇండియా కూటమికి, అధికారంలో ఉన్న బిజెపికి, ఆ కూటమికి ఈ విషయంలో ఏదో ఒక స్పష్టత ఉంటానే ఉంటుంది. వారికి ఇలాంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి. కనుక వారు ఒకట్రెండు రోజుల్లోనే ఒక నిర్ణయానికి వస్తారు. నిర్ణయానికన్నా ముందు అనేక లీకులు ఇస్తుంటారు. ప్రజల్లో ప్రతిస్పందన చూసి నిర్ణయాలను మార్చుకుంటూ తుది నిర్ణయం ప్రకటిస్తుంటారు. ఇది రాజకీయ పార్టీలకు తప్పని కార్యక్రమం. అలా ప్రాంతీయ పార్టీలు కూడా తమ తమ నిర్ణయాలను, కార్యక్రమాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఉపరాష్ట్రపతికి తమ అవగాహన తెలపడానికి ఆయా అభ్యర్థుల పేర్లను ముందుకు తీసుకు వస్తుంటారు. వాటిమీద చర్చ చేస్తుంటారు.

అలా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలు, మహిళా సంఘాలు తమ లక్ష్యాలకు అనుకూలంగా, కార్యక్రమాలకు అనుకూలంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థులను ప్రకటించు కోవాలి. చర్చలు చేయాలి. దళిత మహాసభ తరఫున గతంలో దళితుడే రాష్ట్రపతి కావాలని ఒక నినాదం ఇచ్చారు. ఆనాటి రాష్ట్రపతి 106 ఎస్సీ, ఎస్టీ, బీసీ ఎంపీల ప్రతినిధి బృందాన్ని కలవడానికి నిరాకరించారు. ఆ సందర్భంగా దళితుడే రాష్ట్రపతి కావాలని నినాదం ముందుకు వచ్చింది. కె.ఆర్. నారాయణన్ ఉప రాష్ట్రపతిగా, ఆ తర్వాత రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం మనకు తెలుసు. అందువల్ల ఇప్పుడు బీసీలకు 42 శాతం చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో, ఉద్యోగ, విద్యా రంగాల్లో రిజర్వేషన్ కావాలని ఆందోళన చేస్తున్న సమయమిది. అందువల్ల ఈ ఉద్యమాల కాలంలో అన్ని పార్టీలకు మనదైన ఒక ఎజెండాను, అభ్యర్థుల పేర్ల ప్రకటనను ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణా రాష్ట్ర ప్రజలుగా, తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడం అవసరం. ఆ విధంగా అనేక కోణాల్లో ఆలోచించి తెలంగాణ నుండి ఉప రాష్ట్రపతి ఎన్నిక కావాలి అనే నినాదాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. దాన్ని సాకారం చేసినప్పుడే 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడానికి ఒక అడుగు ముందుకు పడుతుంది. ఈ విషయం గమనించకపోతే తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదం లాగా 42 శాతం నినాదం ఉట్టి నినాదంగా, ఏ కార్యక్రమం లేనిదానిగా మిగిలిపోతుంది. అది శుష్క నినాదంగా మారిపోతుంది. ఆనాడు దళితుడే రాష్ట్రపతి కావాలని అన్నారు. అన్ని పార్టీల నాయకులు దానికి మద్దతు ఇచ్చారు. దళితుడు రాష్ట్రపతి అయ్యాడు.

అలాగే ఈనాడు ఒక బీసీ ఉప రాష్ట్రపతి కావాలి అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకుపోవాలి. ఆ ఉప రాష్ట్రపతి తెలంగాణవారై ఉండాలి. గతంలో ఆంధ్రా నుండి వెంకయ్యనాయుడు గారు ఉప రాష్ట్రపతి అయ్యారు. ఈసారి అనుకోని ఈ అవకాశంలో తెలంగాణ నుండి బీసీ సామాజిక వర్గం నుండి ఉప రాష్ట్రపతిని ఎన్నుకోవాలి. అందుకు బందారు దత్తాత్రేయ అనేక అనుభవాలు సాధించిన బిజెపి నాయకులు గవర్నర్‌గా ఇటీవలే రిటైర్ అయ్యారు. గతంలో గవర్నర్‌గా పనిచేసి రిటైరైన ద్రౌపది ముర్ముగారిని మనం రాష్ట్రపతిగా ఎన్నుకున్నాము. అలా ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా నిలుపుకున్నాము. ఇప్పుడు ఒక నిఖార్సైన బీసీ సామాజిక వర్గానికి చెందిన బందారు దత్తాత్రేయగారిని తెలంగాణ నుండి ఉప రాష్ట్రపతిగా ప్రతిపాదించి ఎన్నికయ్యేటట్లు చూసుకోవాలి. ఇదే రేపటి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల ఆయా పార్టీల కమిట్‌మెంట్‌ను సమీకరిస్తుంది. వర్గీకరిస్తుంది.

42 శాతం బీసీ రిజర్వేషన్లు అనే ఉద్యమం దేశంలో అన్నిటికన్నా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ముందుకు సాగుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు కట్టుబడి ఉన్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా బందారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిగా ప్రతిపాదిస్తే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమిలో చర్చిస్తామని ప్రకటించారు. ప్రతిపాదించారు. ఇది ఎంతో హర్షనీయం, అభినందనీయం. అందువల్ల ఇక తెలంగాణ బీసీవాదులు, ఉద్యమకారులు అందుకు ఉద్యమించడం దేశవ్యాప్తంగా కదిలించడం అవసరం. ఈ పని చేయకపోతే మరెప్పుడూ ఇలాంటి అవకాశం రాదు.

అలాగే బీసీ సామాజిక వర్గాలనుండి మరికొన్ని పేర్లను కూడా ఉప రాష్ట్రపతిగా ప్రతిపాదించవచ్చు. వ్యక్తిగతంగా ఎవరికి ఇష్టమున్న లేకున్నా కొన్ని పేర్లను మనం ప్రతిపాదించడం అవసరం. ఉదాహరణకు దశాబ్దాలుగా బీసీ విద్యార్థి యువజనుల కోసం కృషి చేసి తనదైన చరిత్ర నిర్మించుకున్న ఆర్. కృష్ణయ్యగారిని, అలాగే అనేక ఉద్యమాల్లో రాటు దేలిన తటాల రాజేందర్‌గారిని ఉప రాష్ట్రపతి ఎన్నిక చేయడానికి అర్హులు అని ఎందుకు ప్రతిపాదించకూడదు?. ఇలా ఎవరో రకరకాల పేర్లను అభ్యర్థులుగా ముందుకు తెచ్చేకన్నా ముందు గా బీసీ సామాజిక వర్గాల నాయకులను రాష్ట్ర స్థాయిలో, జాతీ య స్థాయిలో ఆలోచించి ఆ పేర్లను అభ్యర్థులుగా ప్రతిపాదించడం, చర్చ చేయడం అవసరం. ప్రతి సందర్భాన్ని రాజకీయ చైతన్యానికి ఉపయోగించుకునేవారే రాజకీయాల్లో విజేతలుగా, నిర్ణేతలుగా నిలుస్తారు అని మరిచిపోకూడదు.



యుగకర్త సామాజిక తత్వవేత్త
బిఎస్ రాములు
శతాధిక గ్రంథకర్త,
తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్
8331966987

# భారత విదేశాంగ విధానం

## గత దశాబ్దంలో పరివర్తన



గత దశాబ్దంలో భారతదేశ విదేశాంగ విధానం గణనీయమైన మార్పులకు లోనైంది, ఇది దేశ రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక లక్ష్యాలను ప్రతిబింబిస్తుంది. సాంప్రదాయ అలైన్‌మెంట్‌కు దూరంగా ఉండే సిద్ధాంతం నుండి మల్టీ-అలైన్‌మెంట్ వైపు జరిగిన ఈ పరిణామం, భారతదేశాన్ని గ్లోబల్ వేదికపై బలమైన శక్తిగా స్థాపించింది. ఈ వ్యాసం ఈ మార్పులను విశ్లేషించి, వాటి వెనుక ఉన్న కారణాలను, వాటి ప్రభావాలను విమర్శనాత్మకంగా పరిశీలిస్తుంది. భారతదేశం చారిత్రకంగా నాన్-అలైన్‌మెంట్ మూమెంట్ (విధానాన్ని) అనుసరించింది. కోల్డ్ వార్ సమయంలో భారతదేశం సోవియట్ యూనియన్ నాయకత్వం లోని "వార్సా- ప్యాక్ట్ "గానీ అమెరికా నాయకత్వంలోని "నాటో కూటమి"లో గానీ చేరకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని "నాన్ ఎలైన్ మెంట్ "ఫారిన్ పాలసీ(అలీన విధానాన్ని)ని కొనసాగించింది. అయితే, 2014 తర్వాత, ఈ విధానం క్రమంగా మల్టీ-అలైన్‌మెంట్‌గా మారింది. ఈ మార్పు, భారతదేశ ఆర్థిక వృద్ధి, సైనిక ఆధునికీకరణ, గ్లోబల్ రాజకీయ డైనమిక్స్‌లో మార్పులకు అనుగుణంగా జరిగింది. ఈ కాలంలో, భారతదేశం అమెరికా, రష్యా, చైనా, యూరోపియన్ యూనియన్, ఆసియా-పసిఫిక్ దేశాలతో సమతుల్య సంబంధాలను నిర్మించడంపై దృష్టి సారించింది.

ఉదాహరణకు, అమెరికాతో సంబంధాలు గత దశాబ్దంలో గణనీయంగా బలపడ్డాయి. 2016లో లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ (ఎల్.ఈ.ఎం.ఓ.ఏ.) ఒప్పందం, 2018లో కమ్యూనికేషన్స్ కాంపాటబిలిటీ అండ్ సెక్యూరిటీ అగ్రిమెంట్ (సీఓఎంసీఏఎస్ఏ) వంటి ఒప్పందాలు రక్షణ సహకారాన్ని బలోపేతం చేశాయి. అదే సమయంలో, భారతదేశం రష్యాతో తన సాంప్రదాయ సంబంధాలను కొనసాగించింది, ఎస్-400 రక్షణ వ్యవస్థ కొనుగోలు ఒప్పందం దీనికి నిదర్శనం. ఈ ద్వంద్వ విధానం భారతదేశం ఒకే శక్తిపై ఆధారపడకుండా బహుముఖ విదేశాంగ విధానాన్ని అనుసరించడానికి సహాయపడింది.

**ఆర్థిక దౌత్యం- ఒక కొత్త దిశ:**
గత దశాబ్దంలో భారత విదేశాంగ విధానంలో ఆర్థిక దౌత్యం కీలక పాత్ర పోషించింది. 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' వంటి కార్యక్రమాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, సాంకేతిక బదిలీని ప్రోత్సహించడానికి ఉపయోగపడ్డాయి. జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలతో ఆర్థిక ఒప్పందాలు, ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్స్ (ఎఫ్.టీ.ఏ.) చర్చలు ఈ విధానాన్ని బలపరిచాయి. ఉదాహరణకు, భారతదేశం ఆసియాన్ దేశాలతో వాణిజ్య సంబంధాలను విస్తరించింది, 2024-25లో ఆసియాన్-ఇండియా ట్రేడ్ 100 బిలియన్ డాలర్లను దాటిందని అంచనా. అయితే, ఈ ఆర్థిక దౌత్యం విమర్శలకు కూడా లోనైంది. చైనాతో వాణిజ్య లోటు 2023లో 78 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఆందోళన కలిగించింది. భారతదేశం చైనీస్ ఉత్పత్తులపై ఆధారపడటం తగ్గించేందుకు "ఆత్మనిర్భర్ భారత్ " విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, దీని అమలులో సవాళ్లు ఎదురవుతున్నాయి. స్థానిక ఉత్పాదన సామర్థ్యం పెంచడం, సాంకేతిక అభివృద్ధి కోసం విదేశీ సహకారం సమతుల్యం చేయడం కీలకంగా మారింది.

**ఇండో-పసిఫిక్ వ్యూహం- క్వాడ్:**
ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం యొక్క పెరిగిన పాత్ర గత దశాబ్దంలో మరో ముఖ్యమైన మార్పు. చైనా యొక్క ప్రాదేశిక విస్తరణ, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీ.ఆర్.ఐ)కి ప్రతిస్పందనగా, భారతదేశం క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డైలాగ్ (క్వాడ్ )లో చురుకైన భాగస్వామిగా మారింది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలిసి, క్వాడ్ ద్వారా భారతదేశం స్వేచ్ఛాయుత, నియమాలపై ఆధారిత ఇండో-పసిఫిక్ వ్యవస్థను ప్రోత్సహించింది. 2024 లో జరిగిన క్వాడ్ సమావేశంలో సముద్ర భద్రత, సైబర్ సెక్యూరిటీ, హెల్త్ కేర్ పై సహకారం పెరిగింది. కొందరు విశ్లేషకులు, ఇది చైనాతో సంబంధాలను మరింత దిగజా ర్చవచ్చని హెచ్చరించారు. 2020 "గల్వాన్" ఘర్షణ తర్వాత భారత-చైనా సంబంధాలు తీవ్ర ఒత్తిడికి లోన య్యాయి, కానీ భారతదేశం ద్వైపాక్షిక చర్చల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నం చేసింది. ఈ సమతుల్య విధానం భారతదేశం యొక్క వ్యూహాత్మక స్వతంత్రతను కాపాడుకునేందుకు సహాయ పడింది, కానీ దీర్ఘకాలంలో ఈ సమతుల్యతను కొనసాగించడం సవాలుగా ఉంది.

**దక్షిణాసియాలో భారతదేశ పాత్ర:**
దక్షిణాసియాలో భారతదేశ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ, గత దశాబ్దంలో 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానం ద్వారా ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులతో సంబంధాలు మెరుగుపడ్డాయి. కానీ, పాకిస్తాన్, నేపాల్‌తో సంబంధాలు సవాళ్లను ఎదుర్కొన్నాయి. చైనా ప్రభావం పెరిగిన తర్వాత ముఖ్యంగా నేపాల్, మాల్దీవులలో, భారతదేశ ఆధిపత్యానికి ఒక సవాలుగా మారింది. సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్ ("సాగర్") విధానం ద్వారా భారతదేశం ఈ ప్రాంతంలో సముద్ర భద్రతను పెంచడానికి ప్రయత్నించింది. కానీ, దీని అమలు ఇంకా పూర్తి స్థాయిలో సాకారం కాలేదు.

**మన విదేశాంగ విధానంపై విమర్శనాత్మక దృక్పథం:**
ఈ మార్పులు భారతదేశాన్ని గ్లోబల్ శక్తిగా ఎదగడానికి సహాయ పడినప్పటికీ, కొన్ని సవాళ్లు విమర్శలను రేకెత్తించాయి. మొదట, మల్టీ-అలైన్ మెంట్ విధానం వివిధ శక్తుల మధ్య సమతుల్యతను కాపాడటం కష్టమవుతుంది. ఉదాహరణకు, అమెరికాతో దగ్గరి సంబంధాలు రష్యాతో సంబంధాలను ప్రభావితం చేస్తుంది. రెండవది, చైనాతో సరిహద్దు వివాదాలు, వాణిజ్య లోటు వంటి సమస్యలు భారతదేశ విదేశాంగ విధానంలోని బలహీనతలను బహిర్గతం చేశాయి. మూడవది, దక్షిణాసియాలో భారతదేశ ఆధిపత్యం చైనా యొక్క ప్రభావంవల్ల అతిపెద్ద సవాలును ఎదుర్కొంటోంది.

గత దశాబ్దంలో భారత విదేశాంగ విధానం సాంప్రదాయ నాన్-అలైన్‌మెంట్ నుండి వ్యూహాత్మక మల్టీ-అలైన్‌మెంట్‌కు మారింది, ఆర్థిక దౌత్యం, ఇండో-పసిఫిక్ వ్యూహం, అలాగే ఇరుగు,పొరుగు సంబంధాలపై దృష్టి సారించింది. ఈ మార్పులు భారతదేశాన్ని గ్లోబల్ రాజకీయ, ఆర్థిక వేదికలపై బలోపేతం చేసినప్పటికీ, చైనాతో ఉద్రిక్తతలు, దక్షిణాసియాలో ప్రాదేశిక సవాళ్లు, మరియు బహుముఖ సమతుల్యత సవాళ్లను ఎదుర్కొంటోంది. భవిష్యత్తులో, ఈ సవాళ్లను అధిగమించడానికి భారతదేశం తన వ్యూహాత్మక స్వతంత్రతను, ఆర్థిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలి. ఈ పరివర్తన భారతదేశం యొక్క గ్లోబల్ ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

### 'మౌన'గీతం

గుండె బరువెక్కిన రాత్రులన్నీ
మూటగట్టి తెచ్చి
నీ ముందే ఉంచి,
నా విరహవేదనను
ఆలకించమంటాను.
నీవు ఆలకిస్తావో?
లేక -
నీ హృదయ రాగాన్ని
నిశ్శబ్దంగా ఆలపిస్తావో?
నన్ను -
జంఝా మారుతం లాంటి
జ్ఞాపకాల జంజాటంలో
నెపంగా ముంచుతావో?
ఇదంతా -
నీ మనసు పలికించే
'మౌన'గీతం!

-బాలాజీ పోతుల
8179283830

### ఇదీ మన సమాజం!

సమాజ కల్లోలానికి
మానవవినాశనానికిజ
నీ సర్వపాపాలకి
ప్రధానకారణంస్వార్థం!
అందుకే గురజాడ
సొంతలాభం కొంత
మానుకు పొరుగువాడికి
తోడుపడవోయ్అన్నాడు
స్వార్థ ప్రయోజనాలకు
సమాజాన్ని ముంచేసి
తెలిసే తప్పులు చేస్తూ
వ్యక్తి లాభం సాధిస్తావ్!
నీ ఒక్కడికోసం కాదు
కొడుకులు మనవలు
తరతరాల కోసం
నువ్వే సంపాదిస్తావ్!
ప్రపంచ వినాశనానికి
ఇదే ప్రధాన కారణం!
అది సంపాదన కాదు
వాళ్ళందరి నాశనం!
వాళ్లు జీవితం తెలియ కుండా
అసాంఘిక వ్యక్తులుగా
అన్ని దుర్లక్షణాలతో
కంపుగొట్టి పోతారు!
మరో ప్రక్కమనువాదం
నాలుగుముక్కలు చేసి
సమాజాన్నిచీల్చిజ
సర్వ నాశనంచేసింది!
'పైసా' పెట్టుబడి లేని
'గజం'స్థలంలేని
నిర్భాగ్య జనాన్ని
తయారుచేసింది వీళ్ళే!
ఇదీ మన సమాజం!
ఇదే కొనసాగుతోంది
ధనికులు కుబేరులు
దరిద్రుడింకాదరిద్రుడు!
దీన్నే మనం మార్చాలి
మనుషులీపనిచేస్తారు!
మూర్ఖ శిఖామణులు
మనుస్మృతిచట్టమంటారు!



-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

### లోపల బయట

సైకిల్ ఆగగానే బెల్లు
వినగానే
పాలోడని గుర్తుపట్టి
మెల్లగా చిన్నగా
మెట్లు దిగుతూ
ఆశగా ఆకలిగా డైమండ్
కళ్ళతో
చూస్తూ
వచ్చినవాడు పాలోసి
వెళ్ళిపోతే
ఆలస్యం చేయలేదు
నిమిషం ఆగలేదు
వాటా పోసేసి ఆకలి తీర్చేసి
ఆ
గృహిణికి
ఇద్దరు కన్నపిల్లలు లోపల
ఇద్దరు దత్తపిల్లలు బయట

కోటం చంద్రశేఖర్
9492043348

# భారత వ్యవసాయ ఎగుమతులు, గ్రామీణాభివృద్ధి



**భారతదేశ వ్యవసాయ రంగం చారిత్రాత్మకంగా ఆర్థిక వ్యవస్థకు కీలకమైనది, జనాభాలో ఎక్కువ మందికి జీవనోపాధిని అందిస్తూ దేశ ఆర్థిక వృద్ధిలో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ఇటీవలి కాలంలో, భారతదేశం ప్రపంచ వ్యవసాయ ఎగుమతులలో కీలక స్థానాన్ని సంపాదించింది, ఇది ఆర్థిక వృద్ధిని గణనీయంగా పెంచడమే కాకుండా, గ్రామీణాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ పరిశోధనా పత్రం వ్యవసాయ ఎగుమతులు మరియు గ్రామీణాభివృద్ధి మధ్య సంక్లిష్ట సంబంధాన్ని అన్వేషిస్తూ, ఆర్థిక, సామాజిక ప్రభావాలను విశ్లేషిస్తుంది. ఇప్పటికే ఉన్న సాహిత్యం, గణాంక డేటా, మరియు కేస్ స్టడీస్ యొక్క సమగ్ర సమీక్ష ద్వారా, ఈ అధ్యయనం వ్యవసాయ ఎగుమతులు గ్రామీణ సమాజాలపై చూపే ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రభావాలను పరిశీలిస్తుంది. పెరిగిన వాణిజ్యం ఆదాయ ఉత్పత్తి, ఉద్యోగ సృష్టి, మెరుగైన ఆదాయ పంపిణీకి ఎలా దోహదపడుతుందో, చివరికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను ఎలా బలోపేతం చేస్తుందో ఈ పత్రం హైలైట్ చేస్తుంది. అదే సమయంలో, వ్యవసాయ ఎగుమతులు మౌలిక సదుపాయాలు, మార్కెట్ ప్రాప్యతను ఎలా మెరుగుపరుస్తాయో, అభివృద్ధికి మరింత మద్దతు ఇస్తాయో కూడా ఈ అధ్యయనం అంచనా వేస్తుంది.**

సామాజిక వైపు, వ్యవసాయ ఎగుమతుల పెరుగుదల గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ, మరియు మొత్తం జీవన ప్రమాణాలను ఎలా ప్రభావితం చేస్తుందో ఈ అధ్యయనం విశ్లేషిస్తుంది. అయితే, భూ సంఘర్షణలు, సామాజిక అసమానతలు వంటి సంభావ్య సవాళ్లను కూడా ఇది గుర్తిస్తుంది. సానుకూల మరియు ప్రతికూల అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, గ్రామీణ జనాభాకు సమానమైన మరియు స్థిరమైన ప్రయోజనాలను నిర్ధారించే విధంగా వ్యవసాయ ఎగుమతుల సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంపై విధానపరమైన ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని ఈ పత్రం ఒడిసి పట్టింది.

గ్రామీణాభివృద్ధి అనేది సాపేక్షంగా ఒంటరిగా, తక్కువ జనాభా కలిగిన గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన నాణ్యత మరియు ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది. సాంప్రదాయకంగా, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వ్యవసాయం, అటవీ, మరియు ఇతర సహజ వనరుల దోపిడీపై కేంద్రీకృతమై ఉంది. అయితే, ప్రపంచ ఉత్పత్తి నెట్‌వర్క్‌లు, పట్టణీకరణ, ఆర్థిక మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంతాలు గణనీయమైన పరివర్తనను చవిచూస్తున్నాయి. వనరుల వెలికితీత, వ్యవసాయం వంటి సాంప్రదాయ ఆర్థిక కార్యకలాపాలు క్రమంగా పర్యాటకం, ప్రత్యేక తయారీ, వినోదం వంటి కొత్త ఆర్థిక చోదకాలచే భర్తీ చేయబడుతున్నాయి. ఈ మార్పులు గ్రామీణ సమాజాలను వ్యవసాయం లేదా వనరుల ఆధారిత కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా, విస్తృత శ్రేణి అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారించేలా చేశాయి. గ్రామీణాభివృద్ధికి విద్య, వ్యవస్థాపకత, భౌతిక మౌలిక సదుపాయాలు, సామాజిక మౌలిక సదుపాయాలు కీలకమైనవి. స్థానికంగా లభించే ఆర్థిక వ్యూహాలపై దృష్టి సారించడం ద్వారా గ్రామీణాభివృద్ధి ప్రత్యేకతను సాధిస్తుంది. పట్టణ ప్రాంతాలకు భిన్నంగా, గ్రామీణ ప్రాంతాలు ఒకదానికొకటి చాలా భిన్నంగా ఉంటాయి, ఇది ప్రపంచ వ్యాప్తంగా విభిన్న గ్రామీణాభివృద్ధి విధానాలకు దారితీసింది. గ్రామీణాభివృద్ధి అనేది ప్రధాన స్రవంతి పట్టణ ఆర్థిక వ్యవస్థకు వెలుపల ఉన్న ప్రాంతాల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిపై దృష్టి పెడుతుంది.

భారతదేశంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దేశ ఆర్థిక వృద్ధికి కీలకమైన అంశం. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది, ఇది స్థూల దేశీయ ఉత్పత్తిలో దాదాపు ఐదవ వంతు వాటాను కలిగి ఉంది. వ్యవసాయ వృద్ధిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను రూపొందించింది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాలకు విధానాలు, నిబంధనలు, చట్టాలను రూపొందించే అత్యున్నత సంస్థగా పనిచేస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు వ్యవసాయం, చేతిపనులు, మత్స్య సంపద, కోళ్ల పెంపకం, పాల ఉత్పత్తుల వంటి కార్యకలాపాలచే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. సంవత్సరాలుగా, గ్రామీణాభివృద్ధి విధానాలు, వ్యూహాలు, కార్యక్రమాలలో అనేక మార్పులు సంభవించాయి, ఇవి గ్రామీణాభివృద్ధికి కొత్త అవగాహన, దృక్పథాన్ని తీసుకొచ్చాయి. గ్రామీణాభివృద్ధి ప్రజల ప్రమేయం ద్వారా మరింత ధనికమైనదిగా, అర్థవంతమైనదిగా మారుతుంది. ప్రజల భాగస్వామ్యం విజయవంతమైన అభివృద్ధి ప్రక్రియకు అత్యంత ప్రాథమిక అవసరాలలో ఒకటిగా పరిగణించ బడుతుంది. అభివృద్ధి ప్రణాళిక మరియు పరిపాలనలో గ్రామీణ ప్రజల వివిధ సమూహాలను పాల్గొనేలా చేయడం కీలకం.

2021 సెన్సస్ డేటా ప్రకారం, భారతదేశ జనాభాలో 68.84% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు, ఇది దేశ జనాభాలో దాదాపు మూడింట రెండు వంతులకు సమానం. ఈ ప్రాంతాలు చారిత్రాత్మకంగా దేశ ఆర్థిక వృద్ధి కంటే వెనుకబడి ఉన్నాయి, ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధిని పొందుతున్నాయి. భారత జనాభాలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయంపై ఆధారపడతారు, ఇది గ్రామీణాభివృద్ధికి కీలకమైన అంశంగా నిలుస్తుంది. అత్యధిక శాతం పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు, వారికి ఆహారం, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం వంటి ప్రాథమిక అవసరాలు తక్కువగా అందుబాటులో ఉన్నాయి. విద్య, ఆరోగ్యం, ఇతర ప్రజా సేవలకు గ్రామీణ నివాసితులకు ప్రాప్యత పట్టణ నివాసితుల కంటే తక్కువగా ఉంటుంది. మానవ హక్కుల ఉల్లంఘనలు, లింగ అసమానతలు, పేలవమైన పని పరిస్థితులు, స్థానిక భూమి హక్కుల ఉల్లంఘనలు గ్రామీణ ప్రాంతాల్లో సర్వసాధారణం. గ్రామీణ అసంతృప్తి, ధ్రువీకరణ, అశాంతి భారతదేశంలో గ్రామీణ అసమానతల పరిణామంగా ఉద్భవిస్తున్నాయి. దాదాపు సగం జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తుండగా, వీరిలో ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు.

భారతదేశంలో అత్యంత పేదరికం గ్రామీణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉంది. గ్రామీణ నివాసితులకు విద్య, ఆరోగ్యం, ఇతర ముఖ్యమైన సేవలు తక్కువగా అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి, పంపిణీలో, కాఫీ, టీ, అరటి పండ్లు, పామాయిల్ వంటి ఉత్పత్తులలో మానవ హక్కుల ఉల్లంఘనలు తరచుగా కనిపిస్తాయి. ఈ ఉత్పత్తుల సరఫరా గొలుసులలో లింగ అసమానతలు, పేలవమైన పని పరిస్థితులు, భూమి హక్కుల ఉల్లంఘనలు సాధారణం. గ్రామీణ జనాభాను చేర్చడం, వారి శ్రేయస్సును మెరుగుప రచడం స్థిరమైన అభివృద్ధికి ప్రాధాన్యతగా మారాలి. ప్రస్తుత గ్రామీణాభివృద్ధి నమూనాలు గ్రహం యొక్క ఆరోగ్యాన్ని తగినంతగా రక్షించడం లేదు. నీరు, భూ వనరుల క్షీణత, కాలుష్యం, అడవుల నష్టం వంటి సమస్యలు గ్రామీణ ప్రాంతాల్లో సాధారణం. ఈ పరిస్థితులు వాతావరణ మార్పులను తీవ్రతరం చేస్తాయి మరియు కోవిడ్-19 వంటి జూనోటిక్ వ్యాధుల సంభవనీయతను పెంచుతాయి. వాతావరణ మార్పుల ఫలితంగా, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు మరింత ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొంటున్నాయి, ఇది ఒక విష చక్రాన్ని సృష్టిస్తుంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తుంది. ఇది శతాబ్దాలుగా దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైనది, మిలియన్ల మంది ప్రజలకు జీవనోపాధిని అందిస్తూ, స్థూల దేశీయ ఉత్పత్తిలో గణనీయమైన వాటాను కలిగి ఉంది. ఈ రంగానికి మద్దతుగా ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పంట భీమా, క్రెడిట్ సౌకర్యాలను కల్పించే వివిధ విధానాలు, పథకాలను అమలు చేసింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ వ్యవసాయ పద్ధతుల వాడకాన్ని ప్రోత్సహించ డానికి అనేక కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి, ఇవి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో సహాయపడ్డాయి. ప్రపంచ బ్యాంకు డేటా ప్రకారం, వ్యవసాయం భారతదేశ జిడిపిలో 17% వాటాను కలిగి ఉంది. దేశంలో 50% కంటే ఎక్కువ మంది ఉద్యోగులకు జీవనోపాధిని అందిస్తుంది. వ్యవసాయ రంగం దేశంలో అతిపెద్ద యజమానిగా ఉంది, జనాభాలో 60% కంటే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. ఈ రంగం ఆహార భద్రతను నిర్ధారించడమే కాకుండా, వివిధ పరిశ్రమలకు ముడి పదార్థాలను సరఫరా చేస్తూ ఆర్థిక వ్యవస్థపై గుణక ప్రభావాన్ని చూపుతుంది.

ఆహార భద్రతను అందించడంలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశం జనాభాకు ఆహారం యొక్క ప్రాథమిక వనరుగా వ్యవసాయం ఉంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) వంటి విధానాల ద్వారా, పేదలకు సబ్సిడీ రేట్ల వద్ద బియ్యం, గోధుమలు, చక్కెర వంటి అవసరమైన వస్తువులను అందించడం ద్వారా ఆహార భద్రతను నిర్ధారిస్తుంది. గ్రామీణ గృహాలకు వ్యవసాయం ప్రధాన ఆదాయ వనరుగా ఉంది, ఎందుకంటే జనాభాలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తారు. వ్యవసాయం, ఫిషింగ్, అటవీ, పశుసంవర్ధక రంగాలలో ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, ఈ రంగాలకు ముడి పదార్థాలను సరఫరా చేస్తుంది. ఇది తయారీ మరియు సేవల వంటి ఇతర ఆర్థిక రంగాలపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. వ్యవసాయ ఎగుమతులు దేశ విదేశీ మారక ఆదాయానికి గణనీయంగా దోహదపడతాయి, బియ్యం, గోధుమలు, పత్తి, మరియు టీ వంటి వస్తువులలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారులు మరియు ఎగుమతిదారులలో ఒకటిగా నిలుస్తుంది.

ముగింపుగా, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉంది, జనాభాలో ఎక్కువ మందికి ఆహారం, ఆదాయం, ఉపాధిని అందిస్తూ దేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. వ్యవసాయ రంగం యొక్క స్థిరమైన అభివృద్ధి దేశం, దాని ప్రజల ప్రయోజనం కోసం అత్యంత ముఖ్యమైనది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ఉత్తమ పద్ధతులను స్వీకరించడం ద్వారా, వ్యవసాయ రంగం దాని ఉత్పాదకతను మరింత పెంచగలదు, గ్రామీణాభివృద్ధికి మరింత బలాన్ని ఇస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# టీయుడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా మహా సభలు విజయవంతం

- సహకరించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు
- జర్నలిస్ట్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు మాధవరావు



**వనపర్తి బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) :** జర్నలిస్ట్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, టియుడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు అన్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా తృతీయ మహాసభను విజయవంతం చేయడానికి కృషి చేసిన జర్నలిస్ట్ లు అందరికి నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, బి. రాజు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సభ నిర్వహణకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు. మహా సభలకు సహకరించడం తో పాటు వనపర్తి నియోజక వర్గ జర్నలిస్ట్ లకు వరాలు కురిపించడం సంతోషకరం అని అన్నారు. ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలం తో పాటు, సొంత నిధులతో హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తానని హామీ ఇవ్వడం జర్నలిస్ట్ ల పట్ల తనకున్న అభిమానానికి నిదర్శనమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మేఘా రెడ్డికి జర్నలిస్ట్ లందరం తోడుగా ఉంటాం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజం చేస్తామని అన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్ట్ మిత్రులకు, యూనియన్ రాష్ట్ర నాయకులకు, సీనియర్ జర్నలిస్ట్ లకు, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా కార్యవర్గం నిరంతరం జర్నలిస్ట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, నర్సింహా రాజు, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు విజయ్, బాలరాజు, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ రాజ్, సిలమర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద శ్రీవైష్ణవులను ప్రభుత్వం ఆదుకోవాలి



**బోడుప్పల్, జూలై 24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదల శ్రీ వైష్ణవులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి ఉచితంగా ఇండ్లను మంజూరు చేయాలని మేడ్చల్ జిల్లా శ్రీ వైష్ణవ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఆరుట్ల కరుణాకరచార్యులు, సంగం రాష్ట్ర ప్రతినిధి మురళి వెంకటాచార్య, అధ్యక్షులు శ్రీకాంత్ కృష్ణమాచార్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం పీర్జాదిగూడ నగర పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శ్రీవైష్ణవ సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద శ్రీవైష్ణవులను ఆదుకోవాలని వారికి ఉచితంగా ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలోని శ్రీ వైష్ణవులందరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని కోరారు. జనగణనలో శ్రీ వైష్ణవుల జనాభా శాతం ఎంత ఉందో తేల్చి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీ వైష్ణవులను విస్మరించిందని అన్నారు. మతపరమైన అభివృద్ధితో పాటు శ్రీవైష్ణవలు ప్రతినిధిత్వం చేసే సంఘాలకు సమాజంలో గౌరవాన్ని కల్పిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. భవిష్యత్‌లో విద్య, ఉపాధి, ఇతర రంగాల్లో శ్రీవైష్ణవలకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత ప్రోత్సాహాన్ని కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. సంఘం సలహా దారులు, అప్పులా చార్యులు, శేషాచార్యులు, నర్సింహాచార్యులు, కొమాండూరి శ్రీకాంతాచార్యులు, వీరవెల్లి, శ్రీధరాచార్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో నివసించే శ్రీ వైష్ణవులందరూ తప్పనిసరిగా సభ్యత్వం పొందాలని తెలిపారు. జనగణన సభ్యత్వం కొరకు ఈ నెంబర్ లో 91777 68420 సంప్రదించాలని సూచించారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

- బిజెపి మండల అధ్యక్షులు బంటు విశ్వనాథం



**ఝరాసంగం, జూలై 24 (జనం సాక్షి) :** రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి పార్టీ కార్యకర్తలు పనిచేయాలని మండల అధ్యక్షులు బంటు. విశ్వనాథం అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, జిల్లా రథసారధి గోదావరి అంజి రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని బర్దిపూర్ ఆశ్రమ పరిసర ప్రాంతంలో మండల స్థాయి వర్క్ షాప్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి,బస్వారాజ్,ప్రధాన కార్యదర్శులు, తెలుగు నర్సిములు, పెద్దలోడి రమేష్,కార్యదర్శి వినోద్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు భోగ అడివన్న, బూత్ అధ్యక్షులు, శ్రీనివాస్ గౌడ్, పరశురామ్,రమేష్, కోట వెంకటేశం,అర్పన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మొక్కలు నాటేందుకు శ్రీకారం

**న్యాల్‌కల్, జూలై 24 (జనం సాక్షి) :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని వివిధ రకాలకు చెందిన లక్ష మొక్కలు నాటేందుకు గురువారం భక్తులు శ్రీకారం చుట్టారు. శ్రీ అక్క మాదేవి చైతన్య పీఠం శ్రీశైలం, శ్రీ జగద్గురు పంచాచార్య యువజన సంఘం వారి ఆధ్వర్యంలో.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మరియం పూర్ గ్రామ శివారులోని ప్రఖ్యాత శ్రీ వీరభద్రేశ్వర ఆలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బేమల్ ఖేడ్ మఠాధిపతి డాక్టర్ రాజశేఖర్ స్వామి, ప్రముఖ సంఘసంస్కర్త శివయ్య స్వామి బీదర్, ఓం ప్రకాష్, మహేష్ పాటిల్, బసవరాజ్ పటేల్, కుశాల్ రావు పాటిల్, సిద్దయ్య స్వామి, కాశీనాథ్, తదితరులు ఆలయ ఆవరణలో బిల్వార్చన (పత్రి మొక్క)ను నాటారు. న్యాల్ కల్ మండలంలోని వివిధ ఆలయాలు, ఆశ్రమాలు, ఆధ్యాత్మిక క్షేత్రాల ఆవరణలతో పాటు వివిధ ప్రాంతాల్లో 21వేల బిల్వార్చన (పత్రి మొక్క)లను నాటనున్నట్లు శివయ్య స్వామి తెలిపారు.



మరో 79 వేల వివిధ రకాల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# కాప్రా చెరువు సంరక్షణకు చర్యలు చేపట్టండి

- జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సాయని



**కాప్రా, జూలై 24 (జనం సాక్షి) :** కాప్రా చెరువు లోని నీటి వానరుల సంరక్షణ కోసం జిహెచ్ఎంసి రెవెన్యూ, ఇరిగేషన్ సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సాయిని సూచించారు. గురువారం కాప్రా చెరువును పరిశీలించి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్,కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ఎమ్మార్వో సుచరిత ,కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో కాప్రా చెరువు సంరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కాప్రా చెరువును సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. చెరువు రక్షణకు తీసుకోవలసిన అంశాలను పరిశీలించారు. కాప్రా చెరువు పరిసర ప్రాంతాలలో గంజాయి మద్యం సేవించడం వంటి కార్యకలాపాలను నివారించడానికి పోలీస్ పెట్రోలింగ్ చేపట్టాలని కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డికి సూచించారు.

# కొత్త పోలింగ్ స్టేషన్‌లు చేయుటకు సిద్ధం చేయండి

- అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్




**కొడంగల్, జూలై 25 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ ఆధ్వర్యంలో కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కొడంగల్ నియోజకవర్గంలోని 1200 ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లో కొత్త పోలింగ్ స్టేషన్‌లు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ ఇట్టి విషయంపై సమావేశానికి హాజరు అయిన ప్రజాప్రతినిధులు కొత్త పోలింగ్ సస్టేషన్ లు చేయుట సమంజసం అని తెలియజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎలక్షన్ డ్యూటీ తహసిల్దార్ అనిత,వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి




**ఇబ్రహీంపట్నం, జూలై 24 (జనం సాక్షి) :** ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన పిఆర్సిని వెంటనే అమలు చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని రెండవ రోజు వివిధ పాఠశాలలో సభ్యత అభియాన్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, ఎస్ఎస్ ఏ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు వడ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఉదారి నర్సింహా, మండల కోశాధికారి రాము, తపస్ భాద్యులు లలిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# 90 రోజుల మధ్యవర్తిత్వ డ్రైవ్‌తో కేసుల పరిష్కారం

- జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య




**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 24 (జనం సాక్షి) :** జిల్లా కోర్టులలో, హైకోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజుల మధ్యవర్తిత్వ డ్రైవ్ తో వ మధ్యవర్తిత్వం నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య పేర్కొన్నారు. గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజులు మధ్యవర్తిత్వ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జులై 1, 2025 నుండి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దేశంలోని మీడియేషన్ క్యాన్సిలేషన్ ప్రాజెక్ట్ కమిటీ సహకారంతో స్పెషల్ మీడియా ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఇది దేశంలోని అన్ని తాలూకా కోర్టులు, జిల్లా కోర్టులో ,హైకోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజుల మధ్యవర్తిత్వ డ్రైవ్ అని వారు వివరించారు. జిల్లా అంతట కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల్లో మధ్యవర్తిత్వం నిర్వహించడం ద్వారా సామరస్య పూర్వక పరిష్కారం తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీని కింద వర్తించే కేసులలో గరిష్ట సామరస్యపూర్వక పరిష్కారాన్ని సాధించే లక్ష్యంతో కోర్టుల నుండి కేసులను మధ్యవర్తిత్వానికి సూచించడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో వివాహ వివాదాలు, ప్రమాదా క్లెయిమ్, గృహహింస, చెక్ బౌన్స్, వాణిజ్య వివాదాలు, సర్వీస్ విషయాల, క్రిమినల్ కాంపౌండ్ కేసెస్, వినియోగదారుల వివాదాల కేసులు, రుణ రికవరి కేసులు, విభజన కేసులు, తొలగింపు కేసులు, భూ సేకరణ కేసులు ఇతర తగిన సివిల్ కేసులకు సంబంధించిన వారి పెండింగ్ కేసులను సామరస్య పూర్వక పరిష్కారం కోసం కోర్టులలో మధ్యవర్తిత్వం చేయమని వారు పార్టీలను అభ్యర్థించారు. దీనివల్ల ప్రజలు పెండింగ్ లో తమ కేసులను కోర్టులో మధ్యవర్తిత్వం వహించాలని ఆ కేసులను పరిష్కరించే ప్రయత్నాలలో పూర్తి సహకారాన్ని అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ప్యానెల్ న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదుల తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల ఆశా కిరణం కేటీఆర్



**జడ్చర్ల, జూలై 24 (జనం సాక్షి) :** తెలంగాణ భవిష్యత్ తరాలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆశా కిరణమని జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను గురువారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జడ్చర్ల మండల కేంద్రంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాదేపల్లి పాత బజార్ గాంధీ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లను, పండ్లు పంపిణీ చేశారు. పలువురు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు పిట్టల మురళి, ప్రనిల్ చందర్, నాగిరెడ్డి, కౌన్సిలర్లు దోరేపల్లి లక్ష్మి, జ్యోతి రెడ్డి, చైతన్య గౌడ్, ప్రశాంత్ రెడ్డి, నందకిషోర్ గౌడ్, సతీష్, బుక్క మహేష్, శంకర్, ఉమా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# డిప్యుటేషన్లు రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి



**వీపనగండ్ల, జూలై 25 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పైన పంపించడం సబబు కాదని, ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దుచేసి వెంటనే పాఠశాలలో నియమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని, అవసరం లేని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్యకు మించి అదనంగా డిప్యూటేషన్ పద్ధతిలో నియమించడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థులు ప్రభుత్వం సమానంగా చూడాలని అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. డిప్యూటేషన్ ద్వారా వెళ్ళిన ఉపాధ్యాయులను వెంటనే యధాస్ స్థానానికి బదిలీ చేసి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సలహా ఇస్తూ ఉంటే, కొందరు అధికారులు ఉపాధ్యాయులను అక్రమంగా డిప్యూటేషన్ ద్వారా బదిలీ చేయడం సరైన పద్ధతి కాదని ఆరోపించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఉపాధ్యాయుల కొరత ఉంటే విద్యార్థుల జీవితం ఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దయ్యపు వర్మ, తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే..

- బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి



**మొయినాబాద్, జూలై 24 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని రంగాలతో పాటు అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డిలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకోని మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా కేక్ కట్ చేసి పేదలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అంటే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో సాధ్యమైందన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రవియాదవ్, సుధాకర్ యాదవ్, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, శ్రీహరియాదవ్, తెలంగాణ ఉద్యమ నాయకులు సామ ప్రభాకర్ రెడ్డి, చిలుకూరు గునుగుర్తి దర్శన్ (చిన్నా,) సురేష్ గౌడ్, నర్సింహ్మగౌడ్, వడ్డె రాజు, అంజయ్యగౌడ్, రాంచందర్, కొత్తపల్లి రాఘవరెడ్డి, మన్నె ప్రభాకర్ రెడ్డి, సైపాల్ రెడ్డి, రాజు గౌడ్,పరమేష్, యువజన విభాగం నాయకుడు అరవింద్ రజక, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- సంగారెడ్డి సిసిఎస్, ఐడిఏ బొల్లారం పోలీసుల సంయుక్త ఆపరేషన్
- రూ.1.52 కోట్లు విలువ గల 38 కిలోల పల్లాడియం కార్బన్ స్వాధీనం
- హ్యుందాయ్ క్రెటా కారు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 24 (జనం సాక్షి) :** దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరాలు వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ఫార్మా కంపెనీలలో పల్లాడియం కార్బన్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను సంగారెడ్డి సిసిఎస్, ఐడిఏ బొల్లారం పోలీసుల సంయుక్త ఆపరేషన్ నిర్వహించి సుమారు రూ: 1.52 కోట్లు విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల అరెస్టు చేసి వారి వద్ద హ్యుందాయ్ క్రెటా కారు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులు 01/02.12.2024 రాత్రి ఐడిఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్.వి కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్లాట్ నెం.151 లో ఉన్న ఎమ్మెస్ రాంపెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పల్లాడియం కార్బన్ దొంగతనం జరిగినట్లు ఫిర్యాది ఏజీఎం పి.కామేశ్వర శర్మ ఫిర్యాదు మేరకు బొల్లారం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సిసిఎస్ సంగారెడ్డి, ఐడిఏ బొల్లారం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సాంకేతిక ఆధారంగా, నమ్మదగిన సమాచారం మేరకు ఈనెల 24 గురువారం ఉదయం 6:00 గంటల సమయంలో, కాజిపల్లి చౌరస్తా, ఓ ఆర్ ఆర్ సర్వీస్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 38 కిలోల పల్లాడియం కార్బైన్, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు.

### అరెస్టు చేసిన నిందితుల వివరాలు

అమోల్ బాపు జాగడే గ్రామపంచాయతీ పాంధరేవాడి, జాగడేవాడె, కుర్కుంబ్ గ్రామం, దౌండ్ తాలూకా, పూణే జిల్లా మహారాష్ట్ర, రవీంద్ర భగవాన్ భడర్ తోరత్నమా నగర్, భిగ్వాన్, మహారాష్ట్ర, గణేష్ మహాదేవ్ రాథోడ్ కలేపడల్, హడప్సర్, పూణేబీ స్థిర నివాసం రామనగర్ బెలంబ్ తాండా, ఉమర్గ తాలూకా, ధారాశివ్ (ఒస్మానాబాద్) జిల్లా, మహారాష్ట్ర, పరారీలో ఉన్న నిందితులు సాంబశివుడు, అక్షయ్ చవాన్, లాలా పాటిల్ ఈ కేసు చేధనలో కీలకంగా ఉన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి.శివకుమార్, ఇన్స్పెక్టర్ పి.రాము నాయుడు, ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఐడిఏ బొల్లారం పోలీసు స్టేషన్, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది రేక్య, అన్వర్, శశిధర్, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, సతీష్, వామ్ దాస్, మోహన్ లను ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. సమావేశంలో పటాన్‌చెరు డిఎస్పీ ప్రభాకర్, ఇన్స్పెక్టర్ వి.శివకుమార్ (సిసిఎస్), ఇన్స్పెక్టర్ పి. రాము నాయుడు (సిసిఎస్), ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి (ఎస్‌హెచ్‌వో ఐడీఏ బొల్లారం), ఎస్ఐ శ్రీకాంత్ (సిసిఎస్) సిబ్బంది పాల్గొన్నారు.

## రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవిని సన్మానించిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**వనపర్తి బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) :** ప్రముఖ కథ,నవల రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవి గారిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని శాంతాదేవి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి కథ నవల రంగంలో లి"ప్రతిభా పురస్కారం"లి అందుకున్న వనపర్తి చెందిన శాంతాదేవినిని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత అరవై ఏళ్లకు పైగా కథ నవల రచయిత్రిగా ఆమె పాఠక లోకాన్ని తమ రచనలతో అలరించారని ఎస్పీ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోల్కంపల్లి శాంతాదేవి గారు పేరు పొందిన రచయిత్రిగా వెలుగొందారని,ఆమె నవలలు సినిమాలుగా,టీవీ సీరియల్స్ గా వచ్చాయని,ఆమె రచనలపై వివిధ విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టాలను కూడా అందుకున్నారని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు గుర్తు చేశారు. దాదాపు ఎనభై దాక నవలలు,వందకు పైగా కథలు రాసిన పోల్కంపల్లి శాంతాదేవి తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ రచయిత్రి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పీ, సుబ్బరాజు గారు. న్యాయవాదులు, శ్రీరామ్ రావ్, మన్మోహన్ రావ్,డి. అశోక్ రావు, , అశోక్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో వికలాంగులకు హక్కులు కల్పించాలి



**ఉప్పునుంతల, జూలై 24 (జనం సాక్షి) :** స్థానిక సంస్థలలో వికలాంగులకు హక్కులు కల్పించాలని మండల కేంద్రమైన ఉప్పునుంతల్లో డిప్యూటీ తాసిల్దార్ ఎంపీడీవోలకు వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి వినతి పత్రం అందించిన సాధన కమిటీ ప్రతినిధులు వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థల్లో ఛత్తీస్గడ్ రాజస్థాన్ తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ మండల ప్రతినిధి బృందం గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతాయని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు అన్నారు వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు, తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని వారన్నారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ ఉప్పునుంతల మండల కన్వీనర్ పాతుకుల నిరంజన్ మండల కోకన్వీనర్ నాగరాజు గౌడ్ దివ్యాంగ నాయకులు. లింగం గౌడ్ శీను గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు



**సంగారెడ్డి టౌన్, జూలై 24 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గురువారం బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాల్ని ప్రతిబింబించే ఈ పండుగను జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగుల సమక్షంలో వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షుడు మారం జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ గౌడ్ హాజరై ఆలయంలో జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ అలీ కార్యదర్శి వేల్పూరు రవి నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి టీఎన్జీవో నాయకులను ఘనంగా శాలువాలతో సన్మానించి మేమంటావులతో సత్కరించారు. బోనాల ఊరేగింపు మహోత్సవంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో, నృత్యాలు, కళాప్రదర్శనలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజు ముత్యాలతో డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపు టీఎన్జీఎస్ భవన్ నుంచి మొదలుకొని ఎస్పీ కార్యాలయం పక్కన గల పోచమ్మ తల్లి దేవాలయంలో బోనం సమర్పించారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం ముందు ఉద్యోగుల సమస్యలను సమర్థవంతంగా వినిపించడానికి టీఎన్జీవోస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో ఉద్యోగుల అభిప్రాయాలకు విలువ ఉండేలా చేయాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కలిసి పండుగల వాతావరణంలో ఆనంద ఉత్సవాలతో బోనాల పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర సంఘం తరపున అన్ని జిల్లాల సంఘాల తరపున బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య సమన్వయాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఊరేగింపు మహోత్సవంలో కసిని శ్రీకాంత్ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ,రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజకుమారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ హాష్మి, సుధామణి, జిల్లా కార్యవర్గం సభ్యులు సంగారెడ్డి పట్టణ కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 24 (జనం సాక్షి) :** విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.గురువారం నారాయణపేట జిల్లా చిన్నజ ట్రం ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ తదితర అంశాలపై తనిఖీ నిర్వహిం చారు. అనంతరం డిఎంహె చ్వో కార్యాలయాన్ని తనిఖీ చేసి హాజరు రిజిస్టర్ పరిశీలిం చారు.జిల్లాలో వైద్య సేవలు నిరుపేదలకు అందేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నా రు.ఈ సందర్భంగా డిఎంహె చ్వో జిల్లాలో సిబ్బంది వివరాలు తెలియజేశారు. అనంతరం నారాయణపేట మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబరు 6లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల బేస్ మెంట్ లెవెల్ పనులను జిల్లా కలెక్టర్ తనకి నిర్వహించి నాణ్యతగా ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు




**మక్తల్, జూలై 24 (జనంసాక్షి) :** ఉట్కూరు మండలంలోని పులిమామిడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్, సైబర్ నేరాలు తదితర విషయాల పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు. లేదంటే షీటీం 8712670398కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారత్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి




**గద్వాల నడిగడ్డ, జూలై 24 (జనం సాక్షి) :** భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ ఆదేశించారు.గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసిల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోజువారి లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిర్ణీత గడువు లోగా అన్ని దరఖాస్తులను మాడ్యూల్స్ ప్రకారం పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అన్నారు. భూభారతి అమలులో పూర్తి చిత్తశు ద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల జారీ కోసం స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించుకుని అర్హులైన వారికి గుర్తించి ఆమోదించాలన్నారు. ఇట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి




**ఝరాసంగం, జూలై 24 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ సంగారెడ్డి జిల్లా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మొయినుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. వచ్చేనెల 2,3 తేదీలలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించే మహాసభలకు జనం అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గాలలో పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగం, వలస కూలీలు, స్థానికులకే ఉద్యోగ అవకాశాలు, జిల్లాలో రైతంగానికి సాగునీరు అందించడం, పటాన్ చెరువు, జహీరాబాద్ నియోజకవర్గాలలోని పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అనేక సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున మహాసభల విజయవంతం కోసం వామపక్ష, అభ్యుదయవాదులు, మేధావులు, వ్యాపార వాణిజ్య వర్గాల వారంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## గుట్టలపై విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు అపాలి



**ఊర్కొండ, జూలై 24 (జనం సాక్షి) :** నాగర్ కర్నూలు జిల్లా ఉర్కొండ మండల కేంద్రంతోపాటు ఊర్కొండ పేట శివారులోని గుట్టలపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులను వెంటనే అపాలని డిమాండ్ చేస్తూ ఉర్కొండ నయాబ్ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. గుట్టలపై పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న తరుణంలో ఆధునిక టెక్నాలజీ అయినటువంటి విద్యుత్ తో నడిచే యంత్రాల ద్వారా రాతి కడిలు కట్టింగ్ చేసుకొని జీవిస్తున్నామని అన్నారు. వాటిపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులు చేయడం సమంజసం కాదని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య, వడ్డెర ప్రతినిధులు ఉన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) :** వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్-%శ×% ప్రారంభమై 20 రోజుల వ్యవధిలో వనపర్తి జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ లిరావుల గిరిధర్ సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుండి పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా టీమ్ లు ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హోటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 50 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు, సంరక్షణ స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 కేసులను నమోదు చేసినట్లు,తెలిపారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు



ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇంకా వారం రోజులు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై, రాము, ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, లేబర్ ఆపిసర్, రఫీ,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రవిరాజు, నరేందర్ హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, జులై 24(జనం సాక్షి):** భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడేదెవరు?



**చెన్నూర్, జులై 24 (జనంసాక్షి) :** పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు అడ్డుకోవడానికి వెళితే వారిపై ఆక్రమణ దారులు దాడి చేయడానికి ప్రయత్నించారు. రెవెన్యూ అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ ఉంటే ప్రభుత్వ స్థలాలను ఇంకా ఎవరు కాపాడుతారని పట్టణ ప్రజల్లో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. గత 15, 20 సంవత్సరాల నుండి పట్టణ శివారులోని సర్వే నంబర్ 863 లో2 ఎకరాలు స్థలాన్ని కబ్జా చేయడానికి అక్రమార్కులు చూస్తుంటే పలుమార్లు రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశామని, ఆక్రమణదారులు హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేయడం కబ్జాకు పాల్పడుతున్నరని అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో కబ్జాదారుల వెనుక ఎలాంటి నాయకుల హస్తాలు ఉన్నాయో వేచి చూడాల్సిందే అని ప్రజలు అంటున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం, జులై 24 (జనం సాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, గారె పల్లి సహకార పరపతి సంఘం ఎరువులు దుకాణం, జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రం, చిల్డ్రన్స్ పార్కు, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయలు ఓపెన్ గా ఉంచకుండా కప్పి ఉంచాలని సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను ఏ సబ్జెక్టు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లెక్కలు పీరియడ్ జరుగుతుందని విద్యార్థులు తెలుపగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. గారేపల్లిలో నహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు అపోహలు పడొద్దని సూచించారు. ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పాస్ బుక్ లేని రైతులకు ఆదార్ కార్డు నమోదు ద్వారా ఎరువులు ఇవ్వాలని సూచించారు. జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడారు రోజుకు ఎన్ని జతలు. కుడుతున్నారని, నెలకు ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. బట్టలు కుట్టుటలో మహిళలకు మెళకువలు నేర్పేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. చిల్డ్రన్స్ పార్కు పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిన్నారులు ఆదుకునేందుకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చిన్నారుల పార్కును ప్రారభించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ చేపెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి తదితరులు. పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు

**భూపాలపల్లి, జులై 24 (జనం సాక్షి):** కోర్టుల్లో పెండింగులో వున్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన పరిష్కారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్.రమేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి , న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు తెలిపారు. ఇందుకోసం తొంబై రోజుల పాటు మీడియేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. వాహన ప్రమాద కేసులు, వైవాహిక సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ ,సివిల్ కేసులను పరిష్కారం చేసుకోవచ్చని న్యాయమూర్తులు తెలిపారు. పెద్దమొత్తంలో కేసులను పరిష్కారం చేయడమే లక్ష్యంగా న్యాయవాదులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వర్షాలకు ఇండ్లలోకి వరద



**నూగూర్ వెంకటాపురం జులై 24(జనం సాక్షి):** వెంకటాపురం మండల కేంద్రం లోని విఆర్‌కె పురం గ్రామపంచాయతీ పరిధిలో చొక్కాల గ్రామంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఐదు ఇండ్లు పూర్తిగా రెండు అడుగుల మేర వరద నీరు వచ్చి చేరింది. దిక్కు తోచని స్థితిలో ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేక రోడ్డుపై ఉండే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్,సంబంధిత స్థానిక వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు, తెలుసు కొని వెంటనే స్పందించిన బాధ్యత తీసుకొని స్థానిక ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కు విషయం తెలియపరిచి సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీలను తీసుకువెళ్లి వెంటనే వరద బాధిత ఇళ్లను సందర్శించి స్థానికులను విషయం అడిగి తెలుసుకోగా ఎడతెరిపి లేకుండా కుంభవర్షం కురుస్తూనే ఉందని తెలిపారు. స్థానిక సెక్రటరీని ఉన్నతాధికారులు వివరణ అడగగా ఉదయాన్నే విషయం తెలుసుకొని జెసిపి తీసుకొని వచ్చి కాలువలు తీపించడానికి ప్రయత్నించగా కొంతమంది స్థానికులు మా ఇళ్ళ ముందు కాలువలు తీయకూడదని సహకరించలేదని అధికారులకు తెలియజేశారు. ఎస్ ఐ కె తిరుపతి రావు స్థానికలతో మాట్లాడి స్థానికులకు సర్ది చెప్పి సమస్య నీట మునిగిన ఇళ్ల వాళ్ళది కాదు అని మన అందరిదని వివరంగా స్థానికుల తో మాట్లాడి తక్షణమే జెసిపి సహాయంతో రెండువైపులా మూడు అడుగుల మేర కాలువలు తీసి వరద నీరుని తొలగించారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి తమ సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు గ్రామస్తులు ఎస్సై , ఎంపీడీవో కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సైలు సాయి కృష్ణ, తిరుపతి రెడ్డి, రామకృష్ణ ,ఎంపీఓ సురేష్ , మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, విఆర్కే పురం సెక్రటరీ రాజేందర్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ



**ములుగు/వెంకటాపూర్, జులై24(జనం సాక్షి) :** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి వార్షిక తనిఖీలలో భాగంగా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను,వాటి పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును, క్షుణ్ణంగా పరిశీలించారు.రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని,ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి, స్టేషన్ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి,ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసులను పరిశీలించి ప్రతికేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని సూచించారు. మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి ఎటువంటి పని పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు ఫైల్ లు ఆన్లైన్లో అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.అధికారులు, సిబ్బంది కూడా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని,సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరయిన గంజాయికి,మాదక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు.సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తనిఖీలో ములుగు డిఎస్పి రవీందర్, ఎస్సై ఇన్స్పెక్టర్ శంకర్,ములుగు సీఐ సురేష్,ములుగు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రాజు,ఇతర అధికారులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


# మేడిగడ్డ బారేజ్‌ను పరిశీలించిన సిడబ్ల్యూపిఆర్ఎస్ పూణే బృందం



**మహదేవపూర్, జులై 24 (జనంసాక్షి) :** మేడిగడ్డ బారేజ్‌కు సంబంధించి గతంలో ఇచ్చినటువంటి ఎన్డీఏస్ ఫైనల్ రిపోర్ట్ టెస్టుల సాధ్యాసాధ్యాల గురించి గురువారం సెంట్రల్ వాటర్ పవర్ రిసోర్స్ స్టేషన్ సంబంధించిన పూణే శాస్త్రవేత్తలు మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలించారు. తదుపరి నిర్వహించవలసిన టెస్టుల గురించి పూణే సెంట్రల్ వాటర్ రిసోర్స్ శాస్త్రవేత్తలు మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారని మేడిగడ్డ బారేజ్ ఇంజనీర్ తెలిపారు.

# మీడియా వాస్తవాలను వెలువరించాలి

- అవాస్తవాలను ప్రచురిస్తూ, డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి జులై 24 (జనంసాక్షి) :** మీడియా పాత్రికేయులకు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగ పరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియాద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కోళ్ల గూటిలో కొండచిలువ

- అరుపులతో కోతుల ఆనందం



**కొత్తగూడ జులై 24 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ దేవాలయం ప్రాంతం లో ఆలయం చుట్టుపక్కల కోళ్ళ దుకాణాలు వెలిసాయి.చుట్టూ అడవి ప్రాంతం మధ్యలో ఆలయం ఉంది.గత కొన్ని రోజులుగా కోతుల అరుపులు ఎక్కువగా ఉండటం కోతులు గుంపులు గుంపులు గా తిరుగుతూ ఆలయం వద్దనే భయంతో ఉంటూ భక్తులు ఇచ్చే ప్రసాదాలు తింటూ ఉన్నాయి.ఆలయం పక్కనే ఉన్నటువంటి ఓ కోళ్ళ దుకాణంలో రోజుకో కోడి మాయం అవుతుండంతో అనుమానం వచ్చిన షాపు యజమాని కోళ్ళ బోనులో మొత్తం వెతకగా యజమాని ఖంగుతిన్నాడు.బోనులో ఓ మూలన భారీ కొండచిలువ కోళ్ళను మింగి మూలన ఉండటంతో అవక్కయ్యాడు.చుట్టు పక్కల వారిని పిలవడంతో వచ్చి చూసి భయంతో పరుగులు తీశారు. అటవీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పామును బయటకు తీసి బస్తాలో వేస్తున్నపుడు ఓ విచిత్ర సంఘటన జరిగింది.ఆలయం పరిసరాల్లో ఉన్న కోతుల గుంపు ఒక్కసారిగా ఆ పాము దగ్గరకు వచ్చి ఆనందంతో కేరింతలు కొట్టసాగాయి.గత కొన్ని రోజులుగా కోతుల గుంపును భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లుగా తెలుస్తుంది.ఇప్పుడు ఆ పామును పట్టుకున్నారు.

# పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, జులై 24 (జనం సాక్షి) :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు సూచించారు.ఎటువంటి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి తక్షణ పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాల వలన ఎక్కడైనా ప్రమాదం ఎదురైతే లేదా సాయం అవసరమైతే,నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను వెంటనే సంప్రదించాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా సరఫరా చేస్తున్న యూరియా ప్రధాన నిందితుడు అరెస్టు




**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వం నుంచి రైతులకు సరఫరా అవుతున్న సబ్సిడీ యూరియాను అక్రమంగా ఇతర రాష్ట్రం లో అమ్ముకుంటున్న నిందితుడిని జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జైనథ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సాయినాథ్ పలు విషయాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న బేలా పోలీస్ స్టేషన్ విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పోలీసులు 150 సంచుల్లో ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న ఫర్టిలైజర్ను అక్రమంగా తరలిస్తున్న ముఠాలోని కీలక సభ్యుడిని హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రొప్రైటర్ ఏ వన్ సునీల్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని జైనథ్ సిఐ డి సాయినాథ్ తెలియజేశారు. ఈ కేసు లో రెండు వాహన లను సీజ్ చేసి ఇద్దరు డ్రైవర్లను సంఘటన స్థలంలో అదుపులోకి తీసుకుని, మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని, అందులోని మొదటి సభ్యుడు ఏ-1 సునీల్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 8వ తారీఖున జరిగిన ఈ వాహన స్వాధీనం సందర్భంలో దాదాపు 150 బ్యాగుల్లో 67.5 క్వింటల్లా ఫర్టిలైజర్‌ను మహారాష్ట్రకు తరలించకుండా జిల్లా పోలీసులు అడ్డుకొనడం జరిగిందని నిర్వాహకులకు పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ కేసులో మొదటి నలుగురిని అరెస్టు చేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రధాన నిందితుడు ఒక్కరిని అరెస్టు చేయడం జరిగిందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, రైతుల సంక్షేమం కొరకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపైన కూడా కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీసులు ప్రజల రక్షణకై అనుక్షణం ఎల్లవేళలా కృషి చేస్తూ ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రామకృష్ణ పాల్గొన్నారు.

# గోదావరి పరీవాహక ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జులై 24(జనంసాక్షి) :** గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. గురువారం ఏటూరునాగారం మండలంలోని దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులు కురుస్తున్న వర్షానికి గోదావరి వరద ఉధృత పొంగిందనీ, తాత్కాలిక రోడ్డు కొట్టుకొని పోయిందని, కొండాయి గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు, వైద్యాధికారులను అందుబాటులో ఉంచామని ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టామని అత్యవసర పనుల కోసం ఒక బోటును అందుబాటులో ఉంచామని, అదనంగా రెండు బోర్డులు ఈ రోజు తెప్పించడం జరుగుతుందని, గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులను అందుబాటులో ఉంచామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగా ఎన్డీ ఆర్ఎఫ్ టీం తో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రస్తుత సమయంలో జిల్లా లో, ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, తహసిల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25 జూలై 2025

## చిన్నమండవ మున్నేరులో చిక్కుకున్న గేదెల కాపర్లు

- ప్రాణం నష్టం జరగకూడదని జెసి, డిప్యూటీ సీఎం, తుమ్మల ఆదేశాలు
- రంగంలో దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు..
- బయటపడ్డ ఐదుగురు గేదెల కాపర్లు



**చింతకాని, జూలై 24 (జనం సాక్షి) :** చిన్న మండవ మున్నేరులో ప్రతిరోజు లాగే గేదెల మేపుకునేందుకు వెళ్లిన ఐదుగురు గేదెల కాపర్లు వరద ఉద్రుక్తం కావడంతో మున్నేరు నడి వాగులో చిక్కుకున్న సంఘటన మండలంలో సంచలనం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి చిన్నమండవ గ్రామానికి చెందిన గుండ్ల సాలయ్య, మొండితోక పుల్లయ్య,వెంకటేశ్వర్లు, దారెల్లి శ్రీను, కుక్కల గోపి, అనే ఐదుగురు గేదెల కాపర్లు ఉదయం మేతకు వెళ్లేటప్పుడు వరద ప్రవాహం తక్కువగా ఉండటంతో లంకలోకి వెళ్ళమని నాలుగు గంటల వ్యవధిలోనే వరద ఉధృతం ఎక్కువ అవడంతో భయభ్రాంతులకు గురయ్యామని వారు తెలిపారు. దీంతో గ్రామంలో ఉన్నవారికి సమాచారం ఇవ్వడంతో గ్రామ పెద్దలు అధికారులకు సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న పోలీస్ రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి జాయింట్ కలెక్టర్ కు ఎలాంటి ప్రాణహాని జరగకుండా అయిదుగురు గేదెల కాపరులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని ఆదేశాలు జారీ చేయడంతో జాయింట్ కలెక్టర్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి మున్నేరు నడిలంకలో ఉన్న ఐదుగురు గేదెల కాపరులను ఒడ్డుకు చేర్చడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, చింతకాని తహసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి, ఎస్సై షేక్ నాగులు మీరా, ఎంపీడీవో సుంచు రామయ్య, ఆర్ ఐ సోయా రఘు, రెవెన్యూ అధికారులు పోలీస్ బృందాలు గేదెల కాపరులు కాపాడేందుకు చర్యలు చేపట్టారు.

# కమ్యూనిస్టుల వల్లే సంక్షేమ పథకాలు

- పుట్టపాక కామ్రేడ్స్ రెడ్ సెల్యూట్ జూలకంటి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 24 (జనం సాక్షి) :** సంక్షేమ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన 11 ఏళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూనే అమెరికాకు ఏజెంట్‌గా పనిచేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని పుట్టపాక గ్రామంలో పిట్ట రాములు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) నాయకులు సుక్క అబ్బయ్య,మద్రి నర్సిరెడ్డి, నడికుడి శంకరయ్య, నడికుడి బచ్చయ్యల 26వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎగుమతి దిగుమతుల సుంకాలు ఎంత విధించిన, పాకిస్తాన్ పై యుద్ధం ఆంక్షలు పెట్టిన నోరు మెదపలేనంత హీనస్థితికి మోడీ దిగజారి నట్లు ఆరోపించారు. దేశ ప్రయోజనాలను అమెరికా ఆంక్షలు తాకట్టు పెడుతున్నారన్నారు.

### కన్నీళ్లను తుడిచేది ఎర్రజెండే

ఎర్రజెండా పార్టీలు మత్రమే పేదల కష్టాలు,కన్నీళ్లు తూర్చగలవని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పుట్టపాక గ్రామంలో పిట రాములు నిర్వహించిన సీపీఐ(ఎం) నాయకులు సుక్క అబ్బయ్య,మద్రి నర్సిరెడ్డి, నడికుడి శంకరయ్య, నడికుడి బచ్చయ్య ల 26వ వర్ధంతి సభలో ఆమె మాట్లాడారు. అమరుల కుటుంబ సభ్యులు పార్టీలోనే కొనసాగుతూ ప్రజా పోరాటాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదల కోసం నికరంగా నిలబడి కొట్లాడిన నలుగురి నాయకులను చంపిన హంతక ముఠా సభ్యులకు స్థానిక పార్టీ నాయకులు ఉద్యమాలతోనే బుద్ధి చెప్పడం ప్రశంసనీయమన్నారు. బిజెపి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రశ్నించినందుకు గౌరీ



లంకేష్,డబల్ కర్ వంటి అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిందన్నారు.

### బిజెపికి బుద్ధి చెప్పాలి

చరిత్రను వ్యతిరేకిస్తున్న మతోన్మాద బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం)నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక 36 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అమ్మేశారన్నారు. కమ్యూనిస్టు దేశాలు ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే సామ్రాజవాద అమెరికా యుద్ధాలను కోరుతుందన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులపై 5 నుంచి 25 శాతం జిఎస్టి పేరుతో వసూలు చేస్తుందన్నారు. రూ.16 లక్షల కోట్లకు పెరిగిన ఆదాని ఆశలకు మోడీ కారణము కాదా అని ప్రశ్నించారు. చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపిని ప్రతిఘటించాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రనే వ్యతిరేకిస్తూ రూపొందించిన'రజాక్' సినిమాకు రేవంత్ రెడ్డి అవార్డు ఇవ్వడంలో అర్థం లేదన్నారు. అవకాశవాద రాజకీయాలు ఎంతో కాలం నిలబడలేవన్నారు. పుట్టపాకలో సీపీఐ(ఎం)కు అన్ని వర్గాల ప్రజలు మద్దతిచ్చి గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం ముందుండి పని చేస్తారన్నారు.

### సేవా కార్యక్రమాలు కమ్యూనిస్టులకే సాధ్యం

పోరాటాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం కమ్యూనిస్టు పార్టీలకే సాధ్యమని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. కరోనా ఆపద సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రూ.48 లక్షల విలువైన నిత్యవసర వస్తువులను పేదలకు పంపిణీ చేశామన్నారు. పుట్టపాకలో రక్తం చిందించిన కామ్రేడ్ల ఆశయ సాధన కోసం పార్టీ, కుటుంబ సభ్యులు రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమరుల ఆశయాలు ఎప్పటికీ వృధా కామన్నారు. నారాయణపురం మండలానికి సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన రాచకొండ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) శివన్నగూడెం రిజర్వాయర్ సందర్శన చేసినా స్థానిక ఎమ్మెల్యేలు ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఆగస్టు సెప్టెంబర్ నెలలో గ్రామీణ ఉద్యమాలు చేపడతామన్నారు. రానున్నదంతా ఉద్యమాల కాలమేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస చారి,జిల్లా కమిటీ సభ్యురాలు మల్లెపల్లి లలిత,సీఐటీయు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,మండల దొడ యాదిరెడ్డి,మాజీ ఎంపీటీసీ మద్రి వసంత,సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు,తుమ్మల నర్సిరెడ్డి,అయితరాజు గాలయ్య,శివశట్టి లాలయ్య,నాయకులు వర్కాల చంద్రశేఖర్, రావిరాల మల్లేష్,కేసిరెడ్డి జయమ్మ, చింతకాయల నరసింహ,పంకర్ల యాదయ్య, గాజుల అంజయ్య,కుక్కుడాల మంగమ్మ, చాడ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

- రూ.2 లక్షల జరిమానా

**ఖమ్మం రూరల్, జూలై 24 (జనంసాక్షి) :** ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికను మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు లక్షల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి గారు గురువారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2023 ఆగస్టు 15 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన కూసుమంచి మండలం, ధర్మతండా గ్రామానికి చెందిన నిందితుడు బానోతు రాములు (50సం,,) తన మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కూసుమంచి పోలీస్ స్టేషన్ లో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ వాదించారు. విచారణ అధికారులు.అప్పటి ఏసీపీ భాస్వరెడ్డి , ప్రస్తుత ఏసీపీ తిరుపతి రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి, కోర్టు కానిస్టేబుల్ గోపికృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హొంగార్డు చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, జూలై 24 (జనం సాక్షి) :** నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 1 మరణించిన కానిస్టేబుల్ బి. కృష్ణ కుటుంబ సభ్యులకు 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయల) భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

- భూ భారతి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జూలై 24 (జనంసాక్షి) :** మహిళా సంఘాలు నిర్వహించే ఎరువుల దుకాణాల ద్వారా రైతులకి మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి పెర్టిలైజర్ దుకాణం,తహసీల్దార్ కార్యాలయం, జడ్పీహెచ్ఎస్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా, దుక్కి మందులు స్టాక్ వివరాలు అడగగా 413 బస్తాలు యూరియా, 156 దుక్కి కట్టలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బాణాల వెంకటరమణ ఎంత పొలం ఉంది, ఎన్ని దుక్కి కట్టలు, యూరియా కట్టలు తీసుకున్నారని అడిగారు. అలాగే స్టాక్ పరిశీలించి గోడల చుట్టూ ఒక అడుగు వదిలేసి,కింద వరిపొట్టు పోసి మందు కట్టలు స్టాక్ చేసుకోవాలని తెలిపారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడారు. నూతనకల్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ భూ భారతి ఆర్జీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని బృందాలు క్షేత్ర స్థాయిలో ఆర్జిలను పరిశీలిస్తున్నారని అడిగారు. రెండు బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తున్నాయని,రెవిన్యూ సదస్సులలో 2587 అర్జీలు వచ్చాయని, 517 అర్జీలకి నోటీసులు జారీ చేశామని తహసీల్దార్ కలెక్టర్ కి వివరించారు. కార్యాలయానికి వచ్చిన లింగంపల్లి, పెద్ద నెమలి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ , ఎంపిపిఎస్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకి కొరకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ అమలు చేస్తున్నారా, బుక్స్ ఇచ్చారా, ఉపాధ్యాయులు అర్థం అయ్యేలా భోదిస్తున్నారా, అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ సునీత,ఎఓ మురళి, డిటి వంశీ రాజు, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, కార్యదర్శి చలమయ్య,ఉపాధ్యాయులు మోతిలాల్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య

**ఉర్కొండ, జూలై 24 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఉరుకొండ మండల ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. మండలంలోని ఇప్పపహాడ్, జకినాలపల్లి



గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించడం జరిగింది. ఇప్పపహాడ్ గ్రామంలో ఇంకా మార్క్ అవుట్ ఇవ్వని లబ్ధిదారులు వెంటనే కంప్లీట్ చేసుకొనుటకు, మార్క్ అవుట్ పూర్తి అయినవారు త్వరగా బేస్మెంట్ లెవల్ పనులను పూర్తి చేసుకొనుటకు పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. అంతకు ముందు ఎర్రకుంట చెరువు దగ్గర కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడటం జరిగింది. రోజువారీ పనులకు క్రమం తప్పకుండ వచ్చుటకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా
- డైట్ కళాశాల భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ రెగ్యులర్‌గా మానిటర్ చేయాలి

**ఖమ్మం, జూలై 24 (జనం సాక్షి) :** నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణ, ఆధునికీకరణ అదనపు సదుపాయాల పనులు పూర్తి చేయాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ, ఆధునీకరణ అదనపు సదుపాయాల పనులను పరిశీలించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులు, ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రస్తుతం చేసే పనులు చాలా కాలం వరకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణం, ఆధునీకరణ పనుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. పనులలో నాణ్యతను పరిశీలించిన తర్వాతే పూర్తి స్థాయి బిల్లు పేమెంట్ జరుగుతుందని స్పష్టం చేశారు. అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి ప్రారంభించేలా సిద్ధం చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను అదనపు కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని విద్యా శాఖ కార్యదర్శి సూచించారు. ప్లాస్టరింగ్ పనులు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను పర్యవేక్షించే ఇంజనీరింగ్ అధికారులకు ఫీల్డ్ లెవల్‌లో బయోమెట్రిక్ పెట్టాలని,



ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్‌కు రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి,సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలు పెంపు

- వనాలు వృక్షాలు అయ్యేలా కాపాడుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, జూలై 24 (జనంసాక్షి) :** బోర్‌వెల్ రీఛార్జి నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం నూతనకల్ మండలం గుండ్లసింగారం గ్రామంలో గ్రామ పంచాయతీ రీఛార్జ్ బోర్ వెల్, కేజీబీవీ, మండల ప్రాధమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షం ద్వారా వచ్చిన నీటిని బోర్ వెల్ వద్ద చుట్టూగోడ నిర్మించి గుంటలో 20 ఎంఎం, 40 ఎంఎం, 60 ఎంఎం కంకర నింపి, ఇసుక పరిచి బోర్ కేసింగ్ పైప్ కి రంధ్రాలు పెట్టి చుట్టూ మెష్ జతపర్చటంతో వర్షపు నీరు శుద్ధి అయి బోర్ లోకి వెళ్తుందని, దీనితో బోర్ లో నీరు ఎక్కువ మొత్తంలో లభ్యమవుతాయని టిఏ కలెక్టర్ కి వివరించారు. కేజీబీవీని సందర్శించి 10వ తరగతిలో జరుగుతున్న మ్యాథ్స్ క్లాస్ కి వెళ్ళి విద్యార్థులను పలు ప్రశ్నలు అడగగా విద్యార్థులు సమాధానాలు చెప్పగా సంతృప్తి వ్యక్తం చేశారు. మ్యాథ్స్ ఎక్కువ ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకి సూచించారు. పాత బుక్స్, సామాగ్రి జాగ్రత్తగా భద్రపర్చాలని



సూచించారు. విద్యార్థులకి ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం, వంట గదిలోని సామాగ్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న చెత్త, కూరగాయల ద్వారా కంపోస్ట్ ఎరువు తయారు చేసి మొక్కలకి వేయాలని తెలిపారు. పాఠశాలను శుభ్రం చేసి ట్రాక్టర్ ద్వారా చెత్త తరలించాలని పంచాయతీ కార్యదర్శి చలమయ్యను అదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్ కావాలని ఎస్ఓ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేజీబివి ఆవరణలో పూల మొక్కలు వేయాలని అన్నారు. ఆర్ఓ ప్లాంట్ ని వారానికి ఒక్కసారి క్లోరినేషన్ చేసి శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాలలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రాధమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లను కలెక్టర్ సందర్శించారు. పిల్లలను పేర్లు, బొమ్మలు చూపెట్టి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాగా ఆక్టివ్ గా ఉన్నారని కితాబు ఇచ్చారు. అలాగే బాలింతలు, గర్భిణీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా నూతనకల్ మండలం ఎర్రపహడ్ గ్రామం వద్ద మహబూబాబాద్ జాతీయ రహదారిపై మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని, మొక్కలు నాటటంతో పాటు వాటిని వృక్షాలు అయ్యేలా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ సునీత,కేజిబివి ఎస్ఓ మాధవి, ఎంపిఎస్ హెడ్ మాస్టర్ కృష్ణవేణి, కార్యదర్శులు చలమయ్య,సత్యావతి, టిఏ సంపూర్ణ,అంగన్వాడీ టీచర్ సంధ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 24 (జనం సాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో డాకు తండ, రాధానగర్ తండా, పోర్లగడ్డ తండా,లో గురువారం మార్నింగ్ వర్క్ చేసుకుంటూ తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తండాలలో ఉన్న భూ సమస్యలు,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పింఛన్లు, రోడ్డు నెట్వర్క్ సమస్యలను తండావాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదని, గిరిజన తండాలలో రోడ్డు సమస్య ఎక్కువగా ఉందని, అన్ని తండాలకు లింకు రోడ్లను వేయిస్తానని అన్నారు. కొడుకుకు చిన్న ప్రభుత్వ ఉద్యోగం ఉన్న గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తల్లిదండ్రులకు పింఛన్ ఇచ్చే విధంగా సీఎంతో మాట్లాడుతానని,తెలిపారు. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిలిటేషన్ సెంటర్ ను ప్రభుత్వం లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా త్వరలోనే ఏర్పాటు చేస్తానని, హామీ ఇచ్చారు. పార్టీ ఏదైనా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీ ఓ నరసింహారావు, ఎస్సై జగన్, నాయకులు కరెంటోతూ శ్రీను నాయక్, బుజ్జి బిక్షపతి నాయక్, వీరమల్ల భానుమతి,కత్తుల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.






# అనుకున్నదే అయ్యింది

• అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ సోదాలు



**జనంసాక్షి:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని ప్రమోటర్ డైరెక్టర్ అనిల్ అంబానీని 'ఫ్రాడ్'గా వర్గీకరించిన కొద్ది రోజుల్లోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం ముంబైలోని కంపెనీకి సంబంధించిన పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో అంబానీ వ్యక్తిగత నివాసం లేనప్పటికీ ఢిల్లీ, ముంబైలోని ఈడీ బృందాలు ఆయన గ్రూప్ కంపెనీలకు సంబంధించిన కార్యాలయాల్లో తనిఖీ నిర్వహించాయి. రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. కంపెనీ ఆర్థిక వ్యవహారాలపై ఇప్పటికే నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్‌ఎఫ్‌ఆర్‌ఏ), బ్యాంక్ ఆఫ్ బరోడా సహా పలు నియంత్రణ, ఆర్థిక సంస్థల నుంచి అందిన సమాచారం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దాఖలు చేసిన రెండు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ చర్యలు తీసుకుంది. విస్తృత దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లను కూడా విచారిస్తున్నారు. ప్రజాధనాన్ని దారి మళ్లించారనేలా ఆధారాలు లభించాయని ఈడీ పేర్కొంది. ఈ ప్రక్రియలో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడిదారులు, ప్రభుత్వ సంస్థలతో సహా అనేక సంస్థలను తప్పుదారి పట్టించి ఉండవచ్చని అభిప్రాయ పడింది.

### యస్ బ్యాంక్ రుణాలు

2017 నుంచి 2019 వరకు యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3,000 కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై దర్యాప్తు చేపట్టారు. గ్రూప్ కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు తెలిపారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆంహెచ్‌ఎఫ్‌ఎల్)కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.8,670.80 కోట్లకు పెరిగింది. యస్ బ్యాంక్ మాజీ ప్రమోటర్లకు సంబంధించిన లంచం కోణంలో కూడా విచారణ జరుపుతున్నట్లు ఈడీ తెలిపింది.

### ఫ్రాడ్‌గా వర్గీకరణ

రిలయన్స్ కమ్యూనికేషన్స్, ఆ సంస్థ ప్రమోటర్ అనిల్ అంబానీని 'మోసపూరితం(ఫ్రాడ్)'గా ఎస్‌బీఐ జూన్ 13న గుర్తించినట్టు ఇటీవల లోక్‌సభకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పకంజ్ చౌదరి తెలిపారు. జూన్ 24న ఆర్‌బీఐకి ఫ్రాడ్ వర్గీకరణ గురించి ఎస్‌బీఐ నివేదించిందని.. దీనిపై సీబీఐ వద్ద కేసు దాఖలు చేసే ప్రక్రియలో ఉన్నట్టు ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఫ్రాడ్‌గా గుర్తించిన విషయాన్ని ఆర్‌కామ్ బీఎస్‌ఈకి జూలై 1న వెల్లడించడం గమనార్హం. ఆర్‌కామ్ ప్రస్తుతం దివాలా పరిష్కార చట్టం కింద చర్యలను ఎదుర్కొంటోంది. ఆర్‌కామ్, దాని అనుబంధ సంస్థలు వివిధ బ్యాంకుల నుంచి రూ.31వేల కోట్లకు పైగా రుణం తీసుకోగా.. ఈ నిధులను వివిధ గ్రూప్ సంస్థలకు మళ్లించినట్లు గుర్తించామని ఎస్‌బీఐ ఆర్‌కామ్‌కు తెలియజేయడం గమనార్హం. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు ఎస్‌బీఐ భారీగానే అప్పులు ఇచ్చింది. ఇందులో ఆగస్టు 26, 2016 నుంచి చెల్లించాల్సిన వడ్డీ, ఖర్చులతో కలిపి రూ.2,227.64 కోట్ల అసలు ఉంది. రూ.786.52 కోట్ల విలువైన బ్యాంకు గ్యారంటీల ద్వారా నాన్ ఫండ్ బేస్డ్ రుణాలు కూడా ఉన్నాయి.



## రూ.25 లక్షలకే 2 బీహెచ్‌కే ఫ్లాట్

• హైదరాబాద్‌లో విశాలమైన రోడ్లు, వెంటిలేషన్‌తో ఇళ్లు


**జనంసాక్షి:** హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ కొనాలంటే తక్కువలో తక్కువ అరకోటి పెట్టాల్సిందే. ఇక ప్రైమ్ ఏరియాల్లో అయితే కోట్లాది రూపాయలు కుమ్మరించాల్సిందే. అయితే రూ.25 లక్షలకే 2 బీహెచ్‌కే అందుబాటులో ఉందంటే నమ్ముతారా.. అది కూడా వుడ్‌వర్క్‌తో! ఇదేతో ప్రీ లాంచింగ్ ఆఫర్ కాదు. ప్రభుత్వమే స్వయంగా నిర్మించిన వెంచర్‌లోని ఫ్లాట్లు తక్కువ ధరకు అందుబాటులో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్.. పోచారం, బండ్లగూడలో నిర్మించిన ఫ్లాట్లు మార్కెట్ ధర కంటే తక్కువకే విక్రయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన సద్భావన టౌన్‌షిప్ నివాసానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని ప్రభుత్వ కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు. బుధవారం పోచారంలోని సద్భావన టౌన్‌షిప్‌ను ఆయన సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. టౌన్‌షిప్‌ను 30 ఎకరాల విస్తీర్ణంలో 60 శాతం ఖాళీ ప్రదేశాలు, విశాలమైన రోడ్లు, అన్ని వైపుల నుంచి వెంటిలేషన్, అవసరానికి మించిన సెట్‌బ్యాక్‌లతో అపార్ట్‌మెంట్లను నిర్మించామన్నారు. ఉడ్‌వర్క్‌తో రూ.13 లక్షలకే 1 బీహెచ్‌కే, రూ.25 లక్షలకే 2 బీహెచ్‌కే అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిర్మించిన అపార్టుమెంట్లలోని ఫ్లాట్లలో కేవలం 10 శాతమే కామన్ ఏరియా ఉంటుందన్నారు.

## పడేసిన ఐటీ, రియల్టీ షేర్లు

• నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..


**జనంసాక్షి:** ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఐఈఎక్స్, కోఫోర్జ్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ జూన్ త్రైమాసిక ఫలితాలపై ఇన్వెస్టర్లు స్పందించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 542.47 పాయింట్లు (0.66 శాతం) క్షీణించి 82,184.17 వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 50 157.8 పాయింట్లు లేదా 0.63 శాతం క్షీణించి 25,062.1 వద్ద ముగిశాయి. ఎటర్నల్ (జొమాటో), టాటా మోటార్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, టైటాన్ షేర్లు టాప్ గెయినర్స్‌గా లాభపడగా, ట్రెంట్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) టాప్ లూజర్స్‌గా నిలిచాయి. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ వరుసగా 0.58 శాతం, 1.09 శాతం నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఐటీ 2.21 శాతం, నిఫ్టీ రియల్టీ 1.04 శాతం, నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 1.12 శాతం నష్టపోయాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ 1.24 శాతం, నిఫ్టీ ఫార్మా 0.55 శాతం లాభపడ్డాయి.






## ఉపాధిని తొలగించే టెక్నాలజీ ఎందుకు?

**జనంసాక్షి:** సాంకేతిక పురోగతి ఉపాధిని తొలగించేదిగా ఉండకూడదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు. టెక్నాలజీ అనేది కార్మికులను గౌరవించి, పరిశ్రమలకు మద్దతు ఇచ్చేలా, జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడేలా సమతుల్య విధానాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 70వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో భగవత్ మాట్లాడారు. బీఎంఎస్ ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా ఉన్న భారతదేశపు అతిపెద్ద కార్మిక సంఘం. 'ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరివర్తన సవాలుగా మారుతోంది. ప్రతి కొత్త టెక్నాలజీ ప్రాథమికంగా ఆందోళన కలిగిస్తుందన్నారు.




## సరికొత్తగా రెనో ట్రైబర్...

ఫ్రెంచ్ వాహన తయారీ దిగ్గజం రెనో సరికొత్త 'ఆల్-న్యూ రెనో ట్రైబర్'ను లాంచ్ చేసింది. ఈ కొత్త ట్రైబర్‌లో దాని ప్రత్యేకమైన 7 సీటర్ కెపాసిటీని, సీట్లను మార్చుకునే వెసులుబాటును అలాగే ఉంచుతూ డిజైన్, ఫీచర్లలో పలు మార్పులు తీసుకొచ్చింది. ప్రారంభ ధర రూ.6.29 లక్షలుగా ఉంది. ఈ సందర్భంగా రెనో ఇండియా ఎండీ వెంకట్రామ్ మామిళ్లపల్లి మాట్లాడుతూ.. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహన వ్యవస్థ మెరుగైన వృద్ధి సాధించిన తర్వాతే మార్కెట్లోకి ఈవీ ఉత్పత్తులను విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం భారత ఈవీ మార్కెట్, నిబంధనలు, ఎకో సిస్టమ్ అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామన్నారు. సరైన సమయంలో ఈవీలను ఆవిష్కరిస్తామన్నారు. డిజైన్‌లో చేసిన మార్పులు ఎక్స్‌టీరియర్ నుంచే కనిపిస్తున్నాయి. ఫేస్‌లిఫ్టెడ్ ట్రైబర్ పూర్తిగా పునరుద్ధరించిన ఫ్రంట్ ఫేస్‌ను కలిగి ఉంది. వర్టికల్ స్లాట్‌లను కలిగి ఉన్న గ్లాస్ బ్లాక్ గ్రిల్ ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్‌తో కూడిన కొత్త ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్‌లలోకి అనుసంధానమై ఉంటుంది. ఫ్రంట్ బంపర్‌ను కూడా పూర్తిగా మార్చేశారు. సిల్వర్ యాక్సెంట్‌లతో పెద్ద ఎయిర్ డ్యామ్, రీపోజిషన్ చేసిన ఫాగ్ ల్యాంప్‌లు, వర్టికల్ ఎయిర్ ఇన్‌లెట్‌లను కలిగి ఉంటుంది. కొత్త ట్రైబర్‌లో రెనాల్ట్ సొగసైన 2డీ డైమండ్ లోగోను తీసుకొచ్చారు. స్టైలిష్ 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, గ్లాస్ బ్లాక్ డోర్ హ్యాండిల్స్, పూర్తిగా నల్లటి రూఫ్‌ను పొందుతుంది. వెనుక భాగంలో, టెయిల్‌గేట్‌లో స్లీకర్ ఎల్‌ఈడీ టెయిల్-ల్యాంప్‌లు, గ్లాస్ బ్లాక్ ట్రిమ్ ప్యానెల్, లెటరింగ్, రీడిజైన్ చేసిన బంపర్ ఉన్నాయి. లోపల, క్యాబిన్ పాత బ్లాక్ అండ్ సిల్వర్ లేఅవుట్ స్థానంలో ఇప్పుడు ఫ్రెష్ గ్రే అండ్ బీజ్ థీమ్‌ను కలిగి ఉంది. నవీకరించిన డాష్‌బోర్డ్ డిజైన్‌లో 8-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ యూనిట్ ఉంది. ఏసీ వెంట్స్ కింద ఇచ్చారు. ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు, 360-డిగ్రీ కెమెరా, రెయిన్ సెన్సింగ్ వైపర్లు, ఆటోమేటిక్ హెడ్‌లైట్లు, క్రూయిజ్ కంట్రోల్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, 7-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే వంటి ఫీచర్లు అదనంగా ఉన్నాయి.

## రూ.64 కోట్లతో లగ్జరీ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్ కొనుగోలు

**జనంసాక్షి:** మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ ఛైర్మన్ రంజన్ పాయ్ భార్య శ్రుతి పాయ్ బెంగళూరులోని జయమహల్ ఎక్స్‌టెన్షన్‌లో లగ్జరీ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను రూ.64 కోట్లకు కొనుగోలు చేశారు. ఈమేరకు జాప్కీకి అందిన డాక్యుమెంట్లు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఈ రియల్టీ డీల్ ఆ ప్రాంతంలో అత్యంత ఖరీదైన రెసిడెన్షియల్ లావాదేవీల్లో ఒకటిగా నిలిచింది. బెంగళూరు అల్ట్రా లగ్జరీ హౌసింగ్ మార్కెట్‌లో పెరుగుతున్న మార్పును ఇది హైలైట్ చేస్తుంది. ఒకప్పుడు స్టాండలోన్ బంగ్లాలు ఆధిపత్యం చెలాయించిన రూ.50 కోట్లకు పైగా ఉన్న ఈ విభాగంలో ఇప్పుడు ప్రీమియం అపార్ట్‌మెంట్లకు డిమాండ్ పెరుగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ బెంగళూరులో అత్యంత డిమాండ్ ఉన్న రెసిడెన్షియల్ ఎన్‌క్లేవ్‌ల్లో ఒకటైన సవ్యసాచి సరయూలో శ్రుతి పాయ్ ఈ ప్రాపర్టీని కొనుగోలు చేశారు. 12,800 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా, 9,929 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో బాల్కనీలు, లిఫ్ట్ లాబీతో ఈ అపార్ట్‌మెంట్ విస్తరించి ఉంది. కార్పెట్ ఏరియాలో చదరపు అడుగుకు రూ.64,457, సూపర్ బిల్టప్ ఏరియాలో రూ.50,000 చొప్పున కొనుగోలు చేశారు. 2024లో బెంగళూరుకు చెందిన క్వెస్ కార్ప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ ఐజాక్ బెంగళూరులోని బిలియనీర్ స్ట్రీట్ కోరమంగళ ప్రాంతంలో రూ.67.5 కోట్ల విలువైన 10,000 చదరపు అడుగుల ఆస్తిని కొనుగోలు చేశారు. మే నెలలో యూకేకు చెందిన మార్కెట్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ సీఈఓ పరేష్ రాజా ఎంబఐ ఎస్టేట్స్‌కు చెందిన 27 సమ్మిట్ ప్రాజెక్టులో లగ్జరీ పెంట్ హౌజ్‌ను రూ.54.38 కోట్లకు కొనుగోలు చేశారు. గత డిసెంబర్‌లో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి బెంగళూరులోని కింగ్ ఫిషర్ టవర్స్‌లో రెండో లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను రూ.50 కోట్లకు కొనుగోలు చేశారు.



**ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు..**

## వైట్‌హౌజ్ ప్రకటన

# ఊహించిందే..



**జనంసాక్షి:** జెఫ్రీ ఎప్‌స్టీన్ పాపాల్లో ట్రంప్‌కు వాటా ఉందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. అయితే ఎప్‌స్టీన్ ఓ మానవ మృగం అని, అతనితో చాలా ఏళ్లపాటు ఎలాంటి సంబంధాలు కొనసాగలేదని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఈ తరుణంలో కీలకమైన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు నిజంగా ఉందా? లేదా? అనే చర్చ అమెరికాలో విస్తృతంగా నడుస్తోంది. తాజాగా.. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు పలుమార్లు ప్రస్తావన ఉందని, ఆ విషయాన్ని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ అధ్యక్షుడు ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం ఓ సంచలనాత్మక కథనం ప్రచురించింది. మే నెలలోనే ఇది జరిగిందని, అయితే ఆ ఫైల్స్‌లో ట్రంప్ ప్రస్తావన ఏయే సందర్భాల్లో వచ్చిందనేది మాత్రం సదరు కథనం వివరించలేదు. ఎప్‌స్టీన్‌తో దగ్గరి సంబంధాలే ట్రంప్‌కు ఉన్నాయంటూ మొన్నీమధ్య ఓ కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. 2003లో ఎప్‌స్టీన్ పుట్టినరోజు కానుకగా ట్రంప్ ఓ లేఖ రాశారన్నది ఆ వార్త సారాంశం. అయితే ఆ కథనాన్ని తోసిపుచ్చిన ట్రంప్ సదరు మీడియా సంస్థపై భారీ పరువు నష్టం దావా వేశారు. ఈలోపు కనీసం వారం కూడా తిరగకుండానే మరో కథనంతో అదే మీడియా సంస్థ వచ్చింది. అయితే..ఇది ఊహించిందేనని వైట్‌హౌజ్ అంటోంది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు.. ఫేక్ న్యూస్ అంటూ కొట్టిపారేసింది అమెరికా అధ్యక్ష భవనం. సదరు మీడియా సంస్థ నుంచి ఇలాంటి కథనాలు ఊహించినవేనని, డెమోక్రాట్లు, లిబరల్ మీడియా ట్రంప్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఒక ప్రకటనలో తెలిపింది. మాజీ అధ్యక్షుడు ఒబామాపై విచారణ నేపథ్యంలోనే ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారంటూ వైట్‌హౌజ్ వర్గాలు అంటున్నాయి. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యంపై అమెరికాలో రాజకీయ దుమారం రేగింది. రష్యాతో చేతులు కలిపి హిల్లరీ క్లింటన్ ప్రచారాన్ని ట్రంప్ దెబ్బ తీయాలని చూశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే ఆ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేవు. అయితే.. తాజాగా ఈ అంశంలో అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా పాత్రపై పెను దుమారం రేగింది. ట్రంప్, నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తుల్సీ గబ్బార్డ్ ఆరోపణలు ప్రకారం.. ఒబామా తన ప్రభుత్వంలో ఉన్న అధికారులతో కలిసి రష్యా జోక్యంపై తప్పుడు ఇంటెలిజెన్స్ నివేదికలు తయారు చేశారని, తద్వారా ట్రంప్ ప్రచారాన్ని అడ్డుకోవాలని చూశారన్నది ఆ కథనాల సారాంశం. ఈ ఆరోపణలకు సంబంధించి డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్‌ను గబ్బార్డ్ విడుదల చేశారు కూడా. అయితే.. ఒబామా మాత్రం ఆ ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు.

**ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో..**

అమెరికన్ ఫైనాన్షియర్, ప్రముఖ ఇన్వెస్టర్ అయిన జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల ఆరోపణలతో మీటూ ఉద్యమ సమయంలో అరెస్ట్ అయ్యాడు. ఆపై 2019లో జైల్లో అనుమానాస్పద స్థితిలో మరణించగా.. ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు ప్రకటించారు. ఇదే కేసులో అరెస్టైన ఎప్‌స్టీన్ సన్నిహితురాలు గిస్లేన్ మాక్స్‌వెల్.. ప్రస్తుతం జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. అమెరికాలో సంచలనం సృష్టించింది జెఫ్రీ ఎప్‌స్టీన్ హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణం. చాలా ఏళ్లపాటు మైనర్ బాలికలపై ఎప్‌స్టీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడన్నది ప్రధాన ఆరోపణ. అంతేకాదు.. 90వ దశకం నుంచి అమెరికాలో ప్రముఖ ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలకు ఎప్‌స్టీన్ అమ్మాయిలను సప్లై చేశాడని, ఈ వ్యవహారంలో అతని సన్నిహితురాలు గిస్లేన్ మాక్స్‌వెల్ సహకరించారన్న అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో..ఎప్‌స్టీన్ ఫైల్స్ అనేది ప్రధానంగా తెర మీదకు వచ్చింది. ఇది ఈ స్కామ్‌కు సంబంధించిన కీలక పత్రాల వ్యవహారం. ఈ ఫైల్స్‌లో ఎప్‌స్టీన్ టోటల్ కాంటాక్ట్ లిస్ట్, ఫ్లైట్ లాగ్‌లు, అతనికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయని గతంలో దర్యాప్తు సంస్థలు ప్రకటించాయి. వీటిని బయటపెట్టాలని చాలా ఏళ్లుగా డిమాండ్ నడుస్తోంది అక్కడ. అయితే ట్రంప్ అధికారంలోకి వచ్చాక ఆ ఫైల్స్ వివరాలు బహిర్గతం అవుతాయని అంతా భావించారు. అందుకు తగ్గట్లే..ఎఫ్‌బీఐ, అమెరికా న్యాయవిభాగం ఆ బాధ్యతలు సంయుక్తంగా చేపట్టాయి. అయితే జులై మొదటి వారంలో యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ అనూహ్యమైన ప్రకటన చేశారు. అందులో సంచలనాత్మక వివరాలేవీ లేవని అన్నారామె. ఎప్‌స్టీన్ వద్ద 'క్లయింట్ లిస్ట్' లేదు. ఆయన బ్లాక్‌మెయిల్ చేయలేదని, ప్రాముఖ్యమైన వ్యక్తులపై నేరపూరిత ఆధారాలు లేవని" పేర్కొన్నారు. అయితే..ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌కు ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగానే ఆ వివరాలను బయటపెట్టనివ్వడం లేదన్న విమర్శలు ఇప్పుడు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లే ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోలు(పాతవి) నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ట్రంప్ వివాహ వేడుకలోనూ ఎప్‌స్టీన్ కనిపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడం గమనార్హం. ఈ క్రమంలో.. ఈ సెక్స్ స్కాండల్‌ను కదిలించిన అమెరికన్ విజువల్ ఆర్టిస్ట్ మరియా ఫార్మర్(ఎప్‌స్టీన్‌పై ఫిర్యాదు చేసిన తొలి వ్యక్తి.. ఈమె కేసులోనే ఎప్‌స్టీన్ అరెస్టయ్యాడు).. ట్రంప్‌ను కూడా ఎఫ్‌బీఐ సంస్థ విచారించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆస్ట్రేలియాలో హిందూ ఆలయ గోడలపై జాత్యహంకార వ్యాఖ్యలు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోగల ఒక హిందూ దేవాలయం గోడలపై ద్వేషపూరిత జాత్యహంకార రాతలు కనిపించడంతో కలకలం చెలరేగింది. ఆస్ట్రేలియా హిందూ కౌన్సిల్ అధ్యక్షుడు, విక్టోరియా చాప్టర్, మకరంద్ భగవత్ ఈ సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ ఆలయం శాంతి, భక్తి, ఐక్యతకు నిలయమని ఆయన పునరుద్ఘాటించారు. ఆస్ట్రేలియాలోని వాథర్స్ట్ డ్రైవ్‌లో గల స్వామినారాయణ ఆలయం గోడపై దుండగులు ఎర్రటి పెయింట్ చల్లి, జాత్యహంకార దుర్భాషపూరిత వ్యాఖ్యలు రాశారు. స్థానిక దిన పత్రిక తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆలయానికి సమీపంలోని రెండు ఆసియా రెస్టారెంట్లలో కూడా ఇదే సందేశం కనిపించింది. హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు, విక్టోరియా చాప్టర్, మకరంద్ భగవత్ ఈ సంఘటనపై స్పందిస్తూ, స్వామి నారాయణ ఆలయం రోజువారీ ప్రార్థనలు, సామూహిక భోజనాలు, సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తుందని భగవత్ తెలిపారు. అయినప్పటికీ ఇటువంటి ఘటనలు ఎదురవడం శోచనీయమన్నారు. హిందువులు ఇతర వర్గాలవారిపై ప్రేమను చూపించాలని, ద్వేషంపై ప్రేమ విజయం సాధిస్తుందని భగవత్ అన్నారు. ఆలయంలో జరిగిన ఘటన తీవ్రంగా కలత పెట్టే అంశమని, భయాన్ని వ్యాప్తి చేయడానికే విద్రోహులు ఇటువంటి చర్యకు పాల్పడ్డారని భగవత్ పేర్కొన్నారు.



## నకిలీ ఓటర్లను అనుమతించం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల విమర్శలపై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థించుకుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది. దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు రిజిస్టర్ చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పనితీరు కోసం ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలి" అని సీఈసీ తన ప్రకటనలో సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది.

## ఢిల్లీలో వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సు

• సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు నిర్వహణ

**జనంసాక్షి:** 'వరల్డ్ ఫుడ్ ఇండియా 2025' సదస్సు సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు ఢిల్లీలో జరగనుంది. కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నట్టు మంత్రి చిరాగ్ పాశ్వాన్ ప్రకటించారు. ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలను అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు పరిచయడం చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్‌లో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సదస్సును 'భారత్ మండపం'లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌ను మంత్రి ఆవిష్కరించారు. గతంలో నిర్వహించిన మూడు సదస్సులు విజయవంతమైనట్టు, దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అనుకుంటున్నట్టు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ కార్యదర్శి అవినాష్ జోషి తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఈ రంగం ఎంతో పురోగతి సాధించినట్టు చెప్పారు. దేశ వ్యవసాయ ఎగుమతుల్లో ఈ విభాగం నుంచే 20 శాతం ఉంటున్నట్టు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన ఆహార శుద్ధి పరిశ్రమలు, ఎక్విప్‌మెంట్ తయారీదారులు, ప్యాకేజింగ్ సొల్యూషన్ కంపెనీలు, లాజిస్టిక్స్ సంస్థలు, స్టార్టప్‌లు పాల్గొనున్నట్టు తెలిపారు.



# నిజామాబాద్ డీసీసీబీలో... ఏక్ నిరంజన్

## మేనేజర్ల బదిలీ నిబంధనలు తూచ్

### సిఈఓను కాదని బదిలీ చేసిన చైర్మెన్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గల జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లో డీసీసీబీ చైర్మన్ అన్నీ తానే చేస్తూ ఏక్ నిరంజన్ అనిపించుకుంటున్నారు. జిల్లాలో సహకార బ్యాంక్ శాఖల మేనేజర్ల బదిలీ ఇటీవల చేపట్టారు. ఈ నెల 19 వ తేది రాత్రి వరకు సడి సప్పుడు లేకుండా 20వ తేదిన తెల్లవారేసరికి 14 మంది మేనేజర్లను బదిలీ చేశారు. 21న తమకు బదిలీ చేశారని తెలిసి సంబంధిత మేనేజర్లు తలలు బాదుకున్నారు. ఇదంతా ఎందుకంటే డీసిసిబి మేనేజర్లకు మేయిల్ ద్వారా ట్రాన్స్ ఫర్ ల సమాచారం ఇవ్వడమే. బ్యాంకు ఉద్యోగుల నియమనిబంధనల ప్రకారం ఉద్యోగుల బదిలీకి వారి నుండి మూడు ఆప్షన్ లను తీసుకోవాలని, వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా బదిలీ చేయాలని, కాని రెండేళ్ల తరువాత ఒక్కటే రోజు 14 మంది డిసిసిబి మేనేజర్లను బదిలీ చేసి నియమ నిబంధనలు తుంగలో తొక్కడంతో మేనేజర్లు ఖంగుతిన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కు అనుబంధంగా 63 శాఖ బ్యాంకులు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 60 నుంచి 70 మంది పని చేస్తున్నారు. మేనేజర్ లుగా వివిధ అనుబంధ శాఖలలో వారు పనిచేస్తున్నారు. గతంలో డిసిసిబి చైర్మెన్ గా పనిచేసిన పోచారం భాస్కర్ రెడ్డి హయాంలో చివరి సారిగా భారీగా సిసిబి మేనేజర్ ల బదిలీ జరిగింది. మళ్లీ ఈ నెల 21న బ్యాంక్ మేనేజర్ లను బదిలీ చేశారు. 14 మందిని బదిలీ చేస్తే కనీసం సమాచారం ఇవ్వకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే బ్యాంక్ ఉన్నతాధికారులు బదిలీ చేయాల్సిన మేనేజర్ లను పాలకవర్గం జోక్యం చేసుకోవడంపై ఆరోపణలు ఉన్నాయి. ఇది వరకే బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ లో జోక్యం చేసుకోవడమే కాకుండా ఇప్పుడు అధికారులను పాలకవర్గంకు సంబంధం లేకుండా ట్రాన్స్ ఫర్ లు చేయడం ఏమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన సిసిబి మేనేజర్ ఈ బదిలీలు అడప దడప జరుగుతుండగా స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ప్రతినిధుల సిఫారసులతో జరిపారు. ఆనాడు కూడా ఏనాడు బ్యాంక్ సిఇఓకు ఇతర అధికారులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుతం జరిగిన బదిలీలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పరస్పర బదిలీల మాదిరిగా జరుపడం గమనార్హం. ఇదిలా ఉండగా కొందరు మేనేజర్లు దూర బారం, వయో బారం తో పాటు ఆరోగ్య సమస్యలను పరిగణలోకి తీసుకోని బదిలీలు చేయాలని చాల సార్లు అధికారుల చూట్టు, చైర్మెన్ ల చుట్టు చక్కర్లు కోట్టారు కాని ప్రయోజనం లేకుండాపోయింది. బ్యాంక్ ఉద్యోగుల నియమ నిబంధనల ప్రకారం మేనేజర్ల, ఇతర ఉద్యోగుల బదిలీలు సిఇఓ చేయాల్సి ఉండగా సంబంధం లేకుండా ట్రాన్స ఫర్ లు చేస్తుండటంతో ఉద్యోగులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. ఉద్యోగులను రాజకీయంగా వాడుకోవడానికి, తమకు నచ్చిన వారికి, సామాజికంగా తమ వారికి ప్రాధాన్యత ఇస్తు అప్రాధాన్యత ప్రాంతాలకు బదిలీలు చేశారని మరికొందరు వాపోతున్నారు. ఈ విషయంపై అధికారులను సంప్రదిస్తే తాము నిమిత్త మాత్రులమని, పాలక వర్గాన్ని సంప్రదించాలని సమాధానం చెబుతున్నారు. పాలకవర్గంను విషయంపై అడిగితే తమకు సమాచారం లేదని చైర్మెన్ ను అడుగాలని కోరడంతో మేనేజర్ లు లబోదిబో మంటున్నారు. తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక సతమత మౌతున్నారు.

# ఎరువులు పక్కదారి పట్టకుండా పర్యవేక్షించాలి

- సిరికొండలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 24 (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచనల నేపథ్యంలో ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్ రూం అంశాలపై మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో జిల్లాలో 51 లక్షలకు పైబడి మొక్కలు నాటాలని, రెండు రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను మించి మొక్కలు నాటాలని, అన్ని మండలాల్లో లక్ష్య సాధన జరగాలని ఆదేశించారు. ఇంటి అవసరాల కోసం మొక్కలు తీసుకెళ్లినవారు 24 గంటల్లో ఇళ్ల ఆవరణలో నాటేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని, గత అతివృష్టి సమయాల్లో తీసుకున్న చర్యలను సమీక్షించుకొని ప్రస్తుతం ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించవచ్చని, 24/7 సిబ్బంది సమాచారం స్వీకరిస్తారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, అక్రమాలకు తావులేకుండా పర్యవేక్షణ చేయాలని, ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులకు త్వరితగతిన కేటాయించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగును 3500 ఎకరాల్లో చేయాలని, ప్రస్తుతం 1242 ఎకరాల్లో మాత్రమే సాగు జరుగుతుందని, మిగతా లక్ష్య సాధనకు కృషి చేయాలని, రైతులకు సబ్సిడీ, గిట్టుబాటు ధర, దీర్ఘకాలిక లాభాల గురించి తెలియజేయాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కోసం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ కేసులకు క్రమం తప్పకుండా చికిత్స అందించేలా, ఆరు నెలల పోషణ్ కిట్లు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు రక్త పరీక్షలు, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాలల తరగతి గదులు, అంగన్వాడీ, పీహెచ్‌సీ, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగి, తహసీల్ కార్యాలయాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాన్ని సందర్శించి, అర్హులకు కేటాయించేలా జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, సిబ్బంది హాజరు, వైద్య సేవలు, ఔషధాల లభ్యతను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, నీటి వసతి, టాయిలెట్లు, తరగతి గదులను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతుల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఎంఈఓ రాములు, ప్రధానోపాధ్యాయులు సతీశ్, నరేష్‌లకు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగైన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలని సూచించారు. తరచూ బడికి గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని హెచ్‌ఎంలకు హితవు పలికారు. గ్రామాభివృద్ధి కమిటీ తోడ్పాటుతో విద్యార్థులకు ఐడీ కార్డులు, క్రీడా దుస్తులు సమకూర్చడం పట్ల అభినందించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యల గురించి తహసీల్దార్ రవీందర్‌ను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ లక్ష్యంతో నిర్ణీత గడువులో దరఖాస్తులు పరిష్కరించాలని, భూభారతి అమలులో జిల్లాను ముందంజలో నిలిపేలా చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులకు ఆమోదం తెలపాలని, ఎల్‌ఆర్‌ఎస్ కింద ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించినవారికి సత్వరమే ప్రొసీడింగ్స్ అందించాలని సూచించారు. పీఏసీఎస్ ఎరువుల గోడౌన్‌లో ఎరువుల నిల్వలను తనిఖీ చేసి, పక్కదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి, త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అవసరమైన తోడ్పాటు అందిస్తుందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాన్ని సందర్శించి, అర్హులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మనోహర్ రెడ్డికి ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

- మహిళా సంఘాలు వ్యాపారంలోనూ రాణించాలి
- ఇందిరా మహిళ శక్తి కింద ఎరువుల విత్తనాల దుకాణాల ఏర్పాటు
- రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలో 23 ఎరువులు విత్తనాల దుకాణాల కేటాయింపు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**బోయినపల్లి, జూలై 24 (జనం సాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో ఎరువులు విత్తనాల దుకాణాలను ప్రారంభించిన కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. అనంతరం మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు రైతులకు ఉత్తమ సేవలు అందించా లని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఇందిరా మహిళా కింద బోయినపల్లి మండలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య అలాగే విలాసాగర్ గ్రామంలో విలాసాగర్ గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ఎరువుల విత్తనాల దుకాణాలను చొప్పదండి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 3 దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్ధవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలకు అనుమతుల్లేవ్

### కామారెడ్డి డీఈవో రాజు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ వద్ద శ్రీచైతన్య స్కూల్ కు లేవని, అనుమతులు లేకుండానే ప్రారంభించారని కామారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి రాజు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నర్సరీ నుంచి 7వ తరగతి వరకు క్లాసుల నిర్వహణకు అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనను తిరస్కరించామన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాల ప్రతినిధులు చేసిన అభ్యర్ధనను పునఃసమీక్షించిన అనంతరం డీఈవో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025-26కు గాను అనుమతుల కోసం గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేశారని, 2022లో ఫారం-ఏ ఆధారంగా 2025-26కి అనుమతి చట్టపరంగా సాధ్యం కాదన్నారు. దరఖాస్తులో సమర్పించాల్సిన పలు డాక్యుమెంట్లు జత చేయని కారణంగా అనుమతి ఇవ్వడం లేదని ప్రొసీడింగ్ జారీ చేశారు. పాఠశాల భవనం నిర్మాణ దశలో ఉందని, తరగతులు నిర్వహించడానికి అనుకూలంగా లేదన్నారు. 2022 అక్టోబర్లో చెల్లించిన చలాన్కు గడువు ముగిసిపోయిందన్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని స్కూల్కు 2025-26 విద్యా సంవత్సరానికి గుర్తింపు ఇవ్వలేమని చెప్పారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, గుర్తింపు పొందిన పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

# కామారెడ్డిలో శనివారం మెగా జాబ్ మేళా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటన తెలిపారు. హెచ్‌సిఎల్ టెక్‌బి వారు కామారెడ్డి జిల్లాలో ఈనెల 26 శనివారం సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ మేళాబీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు 2024 మరియు 2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు ఎంపీసీ, ఎంఇసి, సిఇసి, బైపిసి,వొకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థులకు,జూలై 26న ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల కామర్స్ ల్యాబ్, కామారెడ్డి లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గతంలో 60 కి పైగా విద్యార్థులు హెచ్ సి ఎల్ టెక్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. దీనిలో భాగంగా జూలై 26న జిల్లాలోని అర్హతగల ప్రతి ఒక్క విద్యార్థి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి. షేక్ సలాం మరియు హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, రంగ మరియు ప్రవేట్ కళాశాలలో ఎంపీసీ, ఎం ఇ సి, సిఇసి , బైపిసి ఒకేషనల్ కంప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు ఆధార్ కార్డు నకలు,ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. మరియు పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్‌సిఎల్ ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 8074065803 7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పాల్వంచ వాగును సందర్శించిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనం సాక్షి) :** అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాచారెడ్డి మండలంలోని పాల్వంచ వాగు ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. ఇలాంటి సమయంలో జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున అందరు అందుబాటులో ఉండే విధంగా ఇప్పటికే సూచించడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

# క్షయ వ్యాధి ఉన్నవారు పోషకాహారం తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా టిబి పేషెంట్స్ కు కిట్స్ ఇచ్చిన దాతలకు సన్మానం చేసి సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. అలాగే స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవ డానికి ముందుకురావాలన్నారు. క్షయవ్యాధి లేని నిజామాబాదు నిర్మాణానికి అందరి సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలియన్ చింగతోని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.రాజశ్రీ పాల్గొన్నారు.

# ఎరువుల కొరత.. సృష్టిస్తే కఠిన చర్యలు

### ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 24 (జనంసాక్షి) :** ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో గల సీఎస్సి విఎల్ ఈ, శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రతి విద్యార్థి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలన జిల్లా కలెక్టర్
- తిప్పారం వాగు బ్రిడ్జి అధికారులతో పరిశీలించారు
- ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం జరిగేలా చేయాలి
- వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు



**గాంధారి జులై 24 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి కూడా ఆయనతో కలిసి ఉన్నారు. తిప్పారం వాగుపై ఉన్న లో-లెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. గత సంవత్సరం అధిక వర్షాల వల్ల ఈ బ్రిడ్జిపై వరద నీరు ప్రవహించి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వాగులోని చెత్త, చెదారం, బురదను తొలగించి వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చూడాలని సూచించారు. జిల్లాలో వరద నీరు ప్రవహించే 38 ప్రాంతాలను, అందులో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలను గుర్తించి, బ్రిడ్జిలు, రోడ్లపై వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించాలని, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగుల ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పిల్లర్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున, మిగతా పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణాలు అందించాలని, ఐకెపి గ్రూపులలో లేని వారిని చేర్చి రుణాలు అందజేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి, ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారు. గాంధారి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సందర్శించి, కలెక్టర్ వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఇన్-పేషెంట్, అవుట్-పేషెంట్ రిజిస్టర్లు, ఆసుపత్రి పరిశుభ్రతను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి సమాచారం సేకరించారు. సాధారణ ప్రసవా లు నిర్వహిస్తున్న వైద్యాధికారులను అభినందించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ నియామకం జరిగినట్టు తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా వ్యాపించే సమయంలో సాధారణం కంటే 20% అధిక రోగులు ఆసుపత్రికి వస్తున్నందున, వైద్యాధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జ్వరం, వాంతులు, విరేచనాలతో వచ్చే రోగుల కోసం అవసరమైన మందులను ముందస్తు స్టాక్‌లో ఉంచాలని, ఆసుపత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన వారికి రక్తం, మూత్ర పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని సూచించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను ఆసుపత్రికి అనుసంధానించి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని, ఆవరణలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించాలని, టాయిలెట్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎంపీడీవో రాజేశ్వర్‌ను ఆదేశించారు. చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజలు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు.

గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, కలెక్టర్ విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం లో మొక్కలు నాటారు. కళాశాల మరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ మరమ్మత్తులు, త్రాగునీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం 22 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు తెలిపారు. దీనిపై విద్యార్థులు ఏ గ్రామాల నుండి వస్తున్నారో వివరాలు అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్‌ను ఆదేశించారు . చివరగా, మండలంలో రెవెన్యూ, ఫారెస్ట్ వివాదంలో ఉన్న భూములను రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులను సరిచేసి పరిష్కరించాలని తాసిల్దార్ రేణుక చౌహన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ, డీపీఓ, ఆర్డీఓ, ఎంఆర్వో, ఎంపీడీవో, ఎఫ్ఆర్‌వో, ఎంఏఓ, జిల్లా, మండల అధికారులు, వైద్యులు, ఉపాధ్యాయులు, ఇతరులు పాల్గొన్నారు.

# హల్క్ ఇక లేరు..



ఫైట్‌తోనే కాదు ముచ్చటైన మీసాలతోనూ పాపులర్ అయిన హల్క్ హొగన్ కన్నుమూశాడు. అమెరికాకు చెందిన హల్క్ గురువారం గుండెపోటుతో మరణించాడు. 1980ల్లో ఓ వెలుగు వెలిగిన హల్క్ 71 ఏళ్ల వయసులో ఫ్లోరిడాలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణవార్తను డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ధ్రువీకరించింది. డబ్ల్యూడబ్ల్యూ హాల్ ఆఫ్ ఫేమ్‌లో ఒకడైన లెజెండరీ రెజ్లర్‌ను కోల్పోయామని సంతాపం తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. హల్క్ అసలు పేఉరు టెర్రీ జెనె బొల్లయ. 1935 ఆగస్టు 11న జార్జియాలోని అగస్తాలో జన్మించాడు హల్క్. రెజ్లింగ్ మీద ఆసక్తి పెంచుకున్న ఆయన 1970లో ప్రొఫెషన్‌గా బరిలోకి దిగాడు. 1980వ దశకంలో ఎదురులేని మల్లయోధుడిగా అవతరించిన హల్క్.. తన హ్యాండిల్ బార్ మీసాలతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్లోబల్ సూపర్ స్టార్‌గా మారిన ఆయన 'డబ్ల్యూడబ్ల్యూఈ హాల్ ఆఫ్' ఫేమ్‌లో చోటు దక్కించుకున్నాడు. రింగ్‌లోకి దిగడమే ఆలస్యం ప్రత్యర్థులకు దడపుట్టించే హల్క్.. రింగ్ అవతల మాత్రం చాలా ప్రశాంతంగా ఉండేవాడు. ఆయన జీవిత సిద్ధాంతం కూడా చాలా సింపుల్. 'కష్టపడండి. ప్రార్థనలు చేయండి. విటమిన్లతో కూడిన ఆహారం తినండి. మీపై మీరు నమ్మకం కలిగి ఉండండి' అని తన అభిమానులకు.. ముఖ్యంగా పిల్లలతో తరచూ చెప్పేవాడు హల్క్.

## పాదం నొప్పిని భరిస్తూనే ఫిఫ్టీ..

మాంచెస్టర్ టెస్టులో యోధుడిలా పోరాడుతున్న రిషభ్ పంత్ (54) సూపర్ హాఫ్ సెంచరీ బాదాడు. శార్దూల్ ఠాకూర్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన పంత్.. స్టోక్స్ ఓవర్లో కవర్స్ దిశగా బౌండరీలో ఫిఫ్టీ సాధించాడు. కుడిపాదం నొప్పిని భరిస్తూనే ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని ఎదుర్కొంటున్న వైస్ కెప్టెన్ టెయిలెండర్లతో కలిసి జట్టుకు ఉపయుక్తమైన పరుగులు జోడించాలనుకున్నాడు. కానీ, ఆర్చర్ సంధించిన బంతిని డిఫెన్స్ చేయలేక బౌల్డ్ అయ్యాడు. దాంతో, భారత్ 349 వద్ద 9 వ వికెట్ కోల్పోయింది. లంచ్ తర్వాత ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(5-72) విజృంభణతో భారత్ వరుసగా వికెట్లు కోల్పోతోంది. వర్షం అంతరాయం కారణంగా 321-6తో భోజన విరామానికి వెళ్లిన టీమిండియా మరో 28రన్స్‌కే మూడు వికెట్లు పడ్డాయి.

## అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్ ఎదురుచూపులు



భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుం టున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది. కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళు ౖ ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్

భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఆమె సెమీఫైనల్ మ్యాచ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తాన్ ఝోంగీని 1.5-0.5 తేడాతో ఓడించింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఫైనల్‌కు చేరిన మొదటి భారతీయ మహిళగా దివ్య దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో ఆమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య తెల్లపావులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దీంతో పాటు ఆమె 2026 మహిళల క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ప్రపంచ నంబర్ 18 అయిన దివ్య మొదటి సెమీఫైనల్‌లో నల్లపావులతో ఆడి డ్రా చేసుకుంది. రెండో గేమ్‌లో ఆమెకు తెల్లపావులతో ఆడటం ప్రయోజనకరంగా మారింది. ఆమె మిడ్ గేమ్‌లో తాన్ ఝోంగీ చేసిన తప్పులను సొమ్ముగా మార్చుకుంది. దివ్య తన నైపుణ్యాన్ని విజయంగా మార్చుకుంది. ఈ గెలుపు భారత మహిళా చెస్‌కు గొప్ప విజయం. ఇదిలా ఉండగా.. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి రెండో సెమీఫైనల్ చైనాకు చెందిన లీ టింగీతో డ్రా అయింది. ఇప్పుడు ఆమె టై-బ్రేక్ ఆడవలసి ఉంటుంది. హంపికి తెల్లపావులు ఉన్నప్పటికీ, ఆమె లీ టింగ్జీ బలమైన రక్షణను ఛేదించలేకపోయింది. ఇప్పుడు ఈ ఇద్దరు క్రీడాకారిణులు గురువారం రాపిడ్, బ్లిట్జ్ టై-బ్రేక్ గేమ్స్ ఆడతారు. దీని ద్వారా ఫైనల్‌లో రెండో స్థానం ఎవరికి లభిస్తుందో తెలుస్తుంది. ఈ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ క్రీడాకారిణులు ఉన్నారు. దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో అనేక గొప్ప క్రీడాకారిణులు ఓడించింది. దివ్య నిర్భయంగా, దూకుడుగా చెస్ ఆడింది. తాన్ ఝోంగీ తన బలమైన ఆటతీరుకు ప్రసిద్ధి చెందింది. దివ్య ఆమెను ఓడించి మహిళా చెస్‌లో తాను ఒక కొత్త స్టార్ అని నిరూపించుకుంది.



# వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన ఆండ్రీ రస్సెల్




వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

## దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్




క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్‌పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్ వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో బీసీసీఐ పెద్దలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్ వేదికగా సెప్టెంబర్‌లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఇటీవల పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా? అనే రేంజ్‌లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబర్ ఈ ప్రచారాన్ని కొట్టిపడేశారు. తాజాగా ఆసియా కప్‌పై క్లారిటీ వచ్చేసింది. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఏసీసీ షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించే ఛాన్స్ ఉంది. భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. ఐసీసీ, ఏసీసీ లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**దోమ జులై 24( జనం సాక్షి) :** దోమ మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరా మహిళా సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో రేషన్ కార్డులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని తెలుసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని కొన్ని లక్షల మంది కొత్త రేషన్ కార్డులు పొందారని అన్నారు. మొట్ట మొదటి సారిగా సన్న బియ్యం ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అలాగే చదువుకునే పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలను డెవలప్ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు మరియు ఉచిత కరెంటు, ఉచిత విద్య, ఫ్రీ బస్ ఎలాంటి అనేక రకాల పథకాలు ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిగి నియోజక వర్గానికి రామ్మోహన్ రెడ్డి లాంటి నాయకుడు దొరకడం చాలా అరుదు అని అన్నారు. పరిగి నియోజక వర్గానికి పరిశ్రమలు తీసుకు రావడానికి ఎమ్మెల్యే చాలా కష్టపడుతున్నారు అన్నారు. మహిళలని కోటీశ్వరులని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యం గురించి దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి సహాదా నిది నుండి చెక్కులను ద్వారా అమౌంట్ ఇవ్వడం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్ని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయకుమార్ రెడ్డి, మాజి ఎంపీపీ అనుసూజ, సొసైటి బ్యాంక్ చైర్మన్ యాదవ రెడ్డి, మాజి ఎంపీటీసీ అనితా, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, యాదయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్‌సీబీ-కేఎస్‌సీఏపై చర్యలకు కేబినెట్ నిర్ణయం

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జస్టిస్ జాన్ మైఖేల్ డి'కున్హా ఇచ్చిన నివేదికను కర్నాటక మంత్రి వర్గం ఆమోదించింది. జూన్ 4న స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా.. పెద్దసంఖ్యలో గాయపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రైవేట్ సంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించిందని సమావేశం తర్వాత కర్నాటక శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. జస్టిస్ జాన్ మైఖేల్ డి'కున్హా నివేదికను ఆమోదించి.. దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించిందని పేర్కొన్నారు. ప్రైవేటు సంఘాలు, ఆర్‌సీబీ, కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ వంటి సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై శాఖాపరమైన విచారణను ప్రారంభిస్తామని మంత్రి పేర్కొన్నారు. తొక్కిసలాట, నిర్లక్ష్యానికి కారణమైన వారి పేర్లను జస్టిస్ డి'కున్హా నివేదికలో పేర్కొన్నారని చెప్పారు. తొక్కిసలాట ఘటన తర్వాత జూన్ 5న సీఎం సిద్ధరామయ్య న్యాయ విచారణకు ఆదేశించారు. ఈ ఘటనలో బెంగళూరు పోలీస్ కమిషనర్ బీ దయానంద్, అదనపు కమిషనర్ (పశ్చిమ) వికాస్ కుమార్ వికాస్‌లను సస్పెండ్ చేశారు. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్-18వ ఎడిషన్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తొలిసారి గెలిచింది. దాంతో ఆర్‌సీబీ ఫ్రాంచైజీ నిర్వహించిన విజయోత్సవ పరేడ్ నిర్వహించగా.. పెద్ద ఎత్తున అభిమానులు తరలిరావడం.. స్టేడియం తొక్కిసలాట చోటు చేసుకుంది.

# పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం

- హైడ్రా - జీహెచ్ ఎంసీ సమన్వయ సమావేశం
- అప్పుడే సమస్యలకు పరిష్కారమన్న కమిషనర్లు
- క్షేత్రస్థాయిలో అధికారులుండాలంటూ సూచనలు



**హైదరాబాద్, జులై 24, (జనంసాక్షి) :**
హైడ్రా - జీహెచ్ ఎంసీ పరస్పర సహకారంతో పని చేస్తే వర్షాకాలం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడగలమని హైడ్రా - జీహెచ్ ఎంసీ కమిషనర్లు శ్రీ ఏవీ రంగనాథ్ గారు, శ్రీ కర్ణన్ గారు అభిప్రాయ పడ్డారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలు.. వాటి పరిష్కారంలో ఇబ్బందులపై ఇరువురు కమిషనర్లు గురువారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో చర్చించారు. ఇరు శాఖల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాలా నెట్‌వర్కుపైన క్షుణ్ణమైన అవగాహన ఉన్న జీహెచ్ ఎంసీ ఏఈలు, డీఈలు.. ఫీల్డ్‌మీద పనిచేస్తున్న హైడ్రా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్(ఎంఈటీ)లు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు(డీఆర్ ఎఫ్) బృందాలకు సహకారం అందించాలని ఇరువురు కమిషనర్లు సూచించారు. హైడ్రా - జీహెచ్ ఎంసీ వేర్వేరు కాదని.. రెండు విభాగాల లక్ష్యం ప్రజలకు ఇబ్బంది లేని మెరుగైన జీవనాన్ని అందించడమే అనేది గ్రహించాలని ఇరు శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వర్షం పడినప్పుడు రహదారులను, నివాస ప్రాంతాలను వరద ముంచెత్తకుండా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇరు శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జలమండలి సహకారం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### పనుల పర్యవేక్షణలో పరస్పర సహకారం

ఆర్‌యూబీల వద్ద డీ వాటరింగ్ పంపుల నిర్వహణ, క్యాచ్‌పిట్స్ క్లీనింగ్, క్యాచ్‌పిట్స్ మధ్యన ఉన్న పైపులలో సిల్ట్ తొలగించడం, నాలా భద్రత, నాలాల క్లీనింగ్, సిల్ట్‌ను తరలించడం, మాన్సూన్ సమయంలో డీసిల్టింగ్ చేయడం, వర్షంలో కొట్టుకొచ్చిన చెత్తను తరలించడం, నాలాల్లో తీసిన సిల్ట్‌ను ఎక్కడకు తరలించాలి.. వార్డు కార్యాలయంలో ఎంఈటీలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. జీహెచ్ ఎంసీ జేసీ, డీసీ స్థాయి నుంచి డీఈలు, ఏఈలు ఇలా అన్ని స్థాయిల్లోనూ పూర్తి సహకారం హైడ్రాకు అందజేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. జీహెచ్ ఎంసీ పరిధిలో 141 వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఇరు శాఖలపై ఉందని అభిప్రాయ పడ్డారు. రోడ్డు అండర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల వద్ద నీరు నిలవకుండా చూడాలని నిర్ణయించారు.

### జీవన ప్రమాణాలు పెంచాలి


ఐటీ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది.. ఇలాంటి తరుణంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ పెంచడానికి అందరూ కృషి చేయాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు సూచించారు. వర్షాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ అస్తవ్యస్తం అయితే హైదరాబాద్ ఇమేజీ దెబ్బతింటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొత్తపేట పై వంతెనపైన, అక్కడ అండర్ పాస్‌లో నీరు నిలవడాన్ని ఉదహరించి.. ఈ సమస్య భవిష్యత్తులో ఉత్పన్నం కాకుండా చూడాల్సిన బాధ్యత ఇరు విభాగాలపై ఉందన్నారు. నగర జీవన ప్రమాణాలు పెంచేందుకు మనందరం కృషి చేయాలని.. ఇందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి సమావేశాలు తరచూ జరిగితే సమన్వయం మరింత పెరుగుతుందన్నారు.

# కులాల పేరుతో అణిచివేయబడుతున్న వారి రక్షణ కోసం ఉద్యమిస్తాం

- కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలందరూ పాల్గొనాలి
- ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం
- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :**
దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చూస్తుందని, దాని మూలంగా రాజ్యాంగంలో దళితులకు, బలహీన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్టార్ బాంకెట్ హాల్ లో జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల కాలంలో దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల ముందు ఉంచడంలో పీఎం మోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బీహార్ ఎన్నికలలో ఓట్ల ప్రక్షాళన పేరుతో బీజేపీ చేస్తున్న పరిణామాల పట్ల పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. దేశవ్యాప్తంగా ఓటర్ల సవరణ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ లో జరిగిన విషయాలను దేశ ప్రజలకు ఎందుకు వివరించడం లేదని ప్రశ్నించారు. దేశంలోని ముఖ్యమైన సమస్యల పట్ల పీఎం మోడీ ప్రభుత్వం సరిగా ఆలోచించడం లేదన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం చేసి కేంద్రానికి పంపిన పట్టించుకోవట్లేదని అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ గణన చేపడతామని ఒప్పుకున్న కేంద్ర ప్రభుత్వం దానిపట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. రిజర్వేషన్ల ఆధారంగా ఉన్న కొద్దిపాటి అవకాశా లను దెబ్బతీసి వచ్చే ఉద్యోగాలను రాకుండా చేస్తుందని విమర్శించారు. ప్రవేట్ రంగంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి, వాటిని అమలు చేయలేమని పరోక్షంగా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, దళితులకు అంబేద్కర్ అభయ హస్తం అమలు చేస్తామని, ఇందిరమ్మ ఇల్లు అందరికీ ఇస్తామని చెప్పి సక్రమంగా అమలు చేయడం లేదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నందున కొన్ని పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు వాగ్దానాలు ఇవ్వడం, వాటిని అమలు చేయకుండా ఉండటం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని తెలిపారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు, అట్టడుగున ఉన్నటువంటి అంటరాని కులాల పేరుతో అణిచివేయబడుతున్న వారి రక్షణ కోసం కెవిపిఎస్ రాబోయే కాలంలో మరిన్ని ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కుల వివక్షకు వ్యతిరేకంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాలడుగు నాగార్జున, నందిపాటి మనోహర్, తిప్పారపు సురేష్, మంద సంపత్, బొట్ల శేఖర్, దుర్గం దినకర్, ప్రకాష్, శరత్, జిల్లా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా ఆఫీస్ బేరర్స్ టేకుల సుధాకర్, పిండిగ నాగమణి, నందిగామ సైదులు, దేవరకొండ యాదగిరి, దుర్గారావు, బొడ్డుపల్లి వెంకటరమణ, ఇరుగు రమణ, బొడ్డుపల్లి సురేష్ దొరపల్లి వెంకటేశ్వర్లు ప్రజాసంఘాల నాయకులు యాదగిరిరావు, వేల్పుల వెంకన్న, నరసింహారావు, వీరబోయిన రవి, నరసయ్య, జ్యోతి, కొప్పుల రజిత, నెమ్మాది మనోజ్, షేక్ జహంగీర్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌కి వద్దిరాజు శుభాకాంక్షలు

**ఖమ్మం (జనంసాక్షి) :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి లు పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాల నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న ఎంపీలు గురువారం రాత్రి కేటీఆర్ ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ప్రజా సేవలో మరింత కాలం మమేకం కావాలని, అందుకు తగిన ఆయుష్షు ప్రసాదించాలని ఎంపీలు భగవంతుడిని వేడుకున్నారు.

## మియాపూర్‌లో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ : మియాపూర్‌లో దారుణం చోటు చేసుకుంది. పదోతరగతి చదువుతున్న ఓ విద్యార్థిని భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మియాపూర్‌లోని జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో కే హన్సిక(14) అనే విద్యార్థిని తన తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. హన్సిక స్థానికంగా ఉన్న ఓ ప్రయివేటు పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. గురువారం సాయంత్రం తాను నివాసముంటున్న భవనం నాలుగో అంతస్తు నుంచి కిందకు దూకింది హన్సిక. తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. రక్తపు మడుగులో పడి ఉన్న హన్సికను చూసి సెక్యూరిటీ గార్డ్ షాక్ అయ్యాడు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులను అప్రమత్తం చేశాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు హన్సిక డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25 జూలై 2025

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధి జర్నలిజం

**సమాచార కమిషనర్ సి. ప్రియాంక**



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.ప్రియాంక అన్నారు గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు. మీడియా అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు, సెమినార్‌లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు పలువురు ఎడిటర్స్ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీఆర్డీఏ పిడి శ్రీలత పాల్గొని విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పిసి వెంకటేశం పాల్గొన్నారు.

# టిటిడికి దివంగత అధికారి భూరి విరాళం

- హైదరాబాద్‌లో 3కోట్ల ఇల్లు..66 లక్షల డిపాజిట్లు
- వీలునామా పత్రాలను అందజేసిన ట్రస్టీలు



**తిరుమల, జూలై24 (జనంసాక్షి) :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిపై హైదరాబాద్‌కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి తన అపారమైన భక్తిని చాటుకున్నారు. మరణానంతరం టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, 66 లక్షల రూపాయల విరాళం టీటీడీకి చెందుతుందని వీలునామా రాశారు. ఈ వీలునామా రాసిన.. వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు చనిపోవడంతో వీలునామా ప్రకారం రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షల విరాళం టీటీడీకి అందింది. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న ఆనంద నిలయం అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును.. టీటీడీ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సేవలు అందిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు 36 లక్షల రూపాయలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్‌లు వీలునామా ప్రకారం ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు. భాస్కర్ రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించారు.

## 26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు

**అమరావతి, జూలై24 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు- ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్‌కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టు-బడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టు-బడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ-, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టు-బడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు.

# రెచ్చిపోయిన దొంగలు...

**అర్ధరాత్రి భారీ చోరీ**

**నిజామాబాద్, జూలై 24 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా లో మరోమారు దొంగలు రెచ్చిపోయారు. మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామంలో దొంగలు బుధవారం అర్ధరాత్రి దుండగులు 11 ఇళ్లలో చోరీకి పాల్పడి నగదు, బంగారం, విలువైన వస్తువులు అపహరించారు. పక్కన ఉన్న ఇళ్లకు బయట నుంచి గడియ పెట్టి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీలకు పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేపట్టారు. చోరీకి గురైన నగదు, బంగారు ఆభరణాల వివరాలను నమోదు చేసుకుంటు-న్నారు. ఎంత మేర సొత్తు చోరీకి గురైందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. దొంగతనానికి వచ్చిన దుండగులు ఉపయోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీమ్ సాయంతో పోలీసులు నిందితుల వేలిముద్రలు సేకరించారు.

## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**భద్రాచలం, జూలై24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

## శివభక్తులపైకి దూసుకెళ్లిన కారు

**నలుగురు భక్తులు మృతి**

**భోపాల్, జూలై 24 (జనంసాక్షి) :** గ్వాలియర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రా-ముంబై నేషనల్ హైవేపై శివపురి లింక్ రోడ్డులో కారు అతివేగంతో కన్వరియాల పైకి దూసుకెళ్లడంతో నలుగురు భక్తులు చనిపోయారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. భదావనంలోని ఒక శివాలయం నుంచి గంగాజలం సేకరించి సిమారియా గ్రామానికి తిరిగి వస్తున్న కన్వరియాల బృందాన్ని అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టి బోల్తాపడింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోయి టైరు పేలడం వల్ల ఈ ఘటన ప్రమాదానికి దారితీసింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కన్వరియాలు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పోలీసులు ప్రమాదం స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇలా జరగడానికి గల కారణం అతివేగమేనని పోలీసులు భావిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ చేసిందే మీరు!

- తప్పులను కప్పిపుచుకునేందుకు సిఎంపై నిందలా?
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, జూలై24 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన పనులు ఇతరులు చేస్తారని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. తమ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై సమాధానం చెప్పాలన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సిఎం రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేక పోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు. మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇవన్నీ త్వరలోనే బట్టబయలు అవుతాయన్నారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

# యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

- పోటాపోటీగా జాగృతి, బిఆర్ఎస్ కార్యక్రమాలు
- 26న కొంపల్లిలో జాగృతి, నాచారంలో బిఆర్ఎస్ శిక్షణ

**హైదరాబాద్, జూలై24 (జనంసాక్షి) :** తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు

బిఆర్ఎస్,జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని ఓ కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం తో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. అదే రోజు నాచారంలోని కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు, విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.

# ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

**గతంలో ధర్నా చేసిన సందర్భంగా కేసు నమోదు**

**హైదరాబాద్, జూలై24 (జనంసాక్షి) :** మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కోవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది. గత విచారణలో హాజరుకాలేక పోవడంతో మంత్రి సీతక్క గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్‌బిడబ్ల్యూను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పీక్స్-టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగుల ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

## ప్రముఖ నేత్ర వైద్యుడు నాం పెరుమాళ్ కన్నుమూత



**మధురై, జూలై24 (జనంసాక్షి) :** మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి చైర్మన్ పి.నాంపెరుమాళ్ సామి(85)గురువారం మరణించారు. 1940 జూలై 9న తేని జిల్లాలోని వ్యవసాయ నేపథ్యం ఉన్న ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన ఆయన మధురై మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లారు. ఆయన దేశంలోనే మొట్టమొదటి రెటీనా నిపుణుడు. ఆయన సొంత వెంచర్‌ను ప్రారంభించే ముందు మధురైలోని ఎర్స్కిన్ హాస్పిటల్ (ప్రస్తుతం ప్రభుత్వ రాజాజీ హాస్పిటల్ అని పిలుస్తారు)లో ప్రాక్టీస్ చేశారని ఆయన పెద్ద కుమారుడు ఎన్.వెంకటేష్ ప్రజ్ఞ అన్నారు. డాక్టర్ నాంపెరుమాళ్ సామి నేత్ర వైద్య రంగంలో చేసిన అపారమైన కృషికి 2007లో పద్మశ్రీని అందుకున్నారు. ఆయన తన విశిష్టమైన మరియు సుదీర్ఘ కెరీర్‌లో అనేక అవార్డులను అందుకున్నారు. జూలై 25(శుక్రవారం) తేని జిల్లాలోని అంబసముద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య నాచియార్, ఇద్దరు కుమారులు వెంకటేష్ ప్రజ్ఞ, విష్ణు ప్రసాద్ ఉన్నారు.

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

**ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు**



**ముంబయి, జూలై24 (జనంసాక్షి) :** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ, ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

- సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు



**హైదరాబాద్, జూలై24 (జనంసాక్షి):** తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటు-న్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయట పెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు- వృథా చేసినట్లు- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటి-కై-నా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370